


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 13 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 115 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన



# బీఆర్ఎస్ చీలిక.. కాంగ్రెస్‌లో చేరిక

### కెటిఆర్ లెక్కలోనే పార్టీ విలీనం
### అసెంబ్లీ సమావేశాల నాటికి తతంగం పూర్తి
### వేగంగా పావులు కదుపుతున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూలై12(అక్షరం న్యూస్):**
బిఆర్ఎస్‌ను దెబ్బతీయడం లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోంది. నిస్సిగ్గుగా చేరికలను ప్రోత్సహించిన కెసిఆర్ సార్..ఇప్పుడు చేరికలపై గగ్గోలు పెడుతున్నారు. ఢిల్లీకి వెళ్లిన కెటిఆర్, హరీష్ రావులు అక్కడ చేరికలపై గగ్గోలు ప ఎట్టినా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు. ఎందుకంటే అధికారంలోకి వచ్చిన రెండుసార్లు నిర్లజ్జగా కాంగ్రెస్, ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నారు. ఆనాడు లేని ఏడుపు ఇప్పుడెందుకు అన్నదే ప్రశ్న. అందుకే అధిరకారం పోవడంతో బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే 14 మంది ప్రజాప్రతినిధులు పార్టీ మారగా... ఇప్పుడు మరికొందరు అదే లైన్‌లో ఉన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం గూటికి చేరనున్నారు. ఇదే బాటలో మరో






## రైతులకు తాము ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

### ప్రజాధనం సద్వినియోగం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ
### ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి పథకం అమలు
### రైతులను రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
### అర్హులైన రైతులకే పథకాలు అందాలన్నదే మా లక్ష్యం
### వనపర్తి అభిప్రాయ సేకరణలో మంత్రుల స్పష్టీకరణ



**వనపర్తి,జూలై12(అక్షరం న్యూస్):**
రైతులకు తాము ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాధనం సద్విని యోగం చేయాలనే రైతు భరోసాపై అభిప్రా యాలు సేకరిస్తున్నామన్నారు. రైతుభరోసాను అసలుసిసలు రైతులకే అమలు చేస్తామని అన్నారు. శుక్రవారం వనపర్తిలో రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కోసం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కూడిన సబ్‌కమిటీ సమావే శమైంది. ఈ సందర్భంగా పొంగులేటి మాటా ్లడుతూ 'కొందరు నాయకులు, ప్రతిపక్షాలు రైతుభరోసాపై రైతులను

## గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదు

### ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
### భాజాపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై12(అక్షరం న్యూస్):**
అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేది భాజపా ఒక్కటేనని చెప్పారు. గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, భారాసలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాజపా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకాగా.. రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.



## ఒడిషా నైనీలో సింగరేణి తవ్వకాలు

### తవ్వకాలకు సహకరించాలని భట్టి వినతి
### సిఎం మోహన్ చరణ్ మాంజీతో భట్టి చర్చలు
### పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చిన సిఎం



**భువనేశ్వర్,జూలై12:**
ఒడిశాలోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీని కోరారు. దీనిపై స్పందించిన ఒడిశా సీఎం నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాని భరోసా ఇవ్వడంతో పాటు, తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నైనీ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరెందుకు శుక్రవారం భట్టి విక్ర మార్క..అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను శుక్రవారం ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగిం చాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని తెలిపారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి

## సుప్రీంకోర్టులో కేజీవ్రాల్‌కు ఊరట

### ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు



## ఫిరాయింపుల గురించి మీరా మాట్లాడేది?

### మాకై మేము ఎవరినీ ఆహ్వానించలేదు
### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్,జూలై12(అక్షరం న్యూస్):**
పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని.. పార్టీలోకి చేరుతాం అంటే ఎవరైనా వద్దంటారా? అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కారు పార్టీలో మిగిలే ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎవరో ఆ పార్టీ నేతలే చెప్పాలని సెటైర్ వేశారు. తెలంగాణ సంగీత నాట్య అకాడమీ అధ్యక్షురాలిగా కేంద్ర నాటక అకాడమీ పురస్కార గ్రహీత , కూచిపూడి నృత్య గురువు ఆలేఖ్య పుంజాల రవీంద్రభారతిలో బాధ్యతలు స్వీకరించారు.



## ఎమర్జెన్సీపై కేంద్రం కీలక నిర్ణయం

### -జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన -ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన

న్యూఢిల్లీ,జూలై12: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని



## త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పి విలీనం

### ఆ పార్టీలో ఇక మిగిలేది నలుగురు మాత్రమే
### కార్పోరేట్ కంపెనీలా మారిన బిఆర్ఎస్
### కెసిఆర్‌ను కలిసేందుకు కూడా కష్టాలు పడాల్సిందే
### అహంకారం..నిరంకుశం ఉన్నచోట ఎవరూ ఉండరు
### ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



# బీఆర్ఎస్ చీలిక..కాంగ్రెస్‌లో చేరిక

ఆరేడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారనే టాక్ బలంగా వినిపిస్తోంది. పార్టీ నేతల వలస కట్టడికి బీఆర్ఎస్ అధినాయకత్వం చేస్తున్న కట్టడి ఎలాంటి ఫలితం ఇవ్వడం లేదు. ఫిరాయింపులు నిరోధించేందుకు కోర్టుల్లో పోరాటం, నేతలను బుజ్జగించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏవీ ప్రభావం చూపడం లేదు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న వారంతా ఇప్పుడు పార్టీ ఫిరాయించడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. తాజాగా గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలోని ఎమ్మెల్యేలంతా పార్టీ మారడానికి సిద్ధపడ్డట్టు వార్తలు వస్తున్నాయి. వచ్చే వారంలో రోజుల్లో వలస తీవ్ర మరింత ఎక్కువగా ఉంటుందని ఇరు పార్టీల నాయకులు అంటున్నారు. అంటే అసెంబ్లీ సమావేశాల్లోగా చట్టబద్దంగా ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయి. పార్టీని చీల్చడం విలీనం చేయడం వంటివి జరుగుతాయని అర్థం చేసుకోవచ్చు. తాము చేర్చుకోలేదని, చట్టబద్దంగా విలీనం చేసుకున్నామని చెప్పిన కెటిఆర్‌కు ఘాటు సమాధానం ఇవ్వబోతున్నట్లుగా అర్థం చేసుకోవాలి. నీవు నేర్పిన విద్య నీరజాక్ష అన్న పద్దతిలో సాగుతున్నారు. ఇకపోతే బిఆర్ఎస్‌లో ఉండాలని ఎవరు కూడా కోరుకోవడం లేదు. నిరంకుశ నాయకత్వం ఉన్నచోట ప్రజాస్వామ్యం మనుగడ సాగించలేదు. అందుకే పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యేలు తమ సన్నిహితులతో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారు చేసుకుంటున్నారు. ఇప్పటికే 7 ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక ఎంపీ కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ స్థానానికి కేకే రాజీనామా చేయడం ఆమోదం కూడా జరిగిపోయింది. మిగతా వాళ్లు మాత్రం రాజీనామాలపై నోరు ఎత్తడం లేదు. ఈ మధ్య కాలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ అధికార పార్టీ అక్రమంగా తమ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంటుందని ఆరోపించారు. గతంలో తాము పార్టీ ఎల్పీలను మాత్రమే పార్టీలో విలీనం చేశామని ఎమ్మెల్యేలను చేర్చుకోలేదని అది ఫిరాయింపు కాదని అంటున్నారు. అదే సూత్రాన్ని కాంగ్రెస్ పాటించాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేల్లో 12 మందిని చేర్చుకొని సీఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇప్పుడు అదే ఫార్ములాను రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారని తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 38 ఎమ్మెల్యేలను గెలిచింది. వీరిలో ఇప్పటికే ఏడుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు మరో ఆరేడుగురు పార్టీ మారేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా 26 మందిని అంటే 2/3 వంతును కాంగ్రెస్‌లో చేర్చుకొని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేయించాలని చూస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి పక్రియ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు జంపింగ్ లకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో చాలా మంది హస్తం గూటికి చేరేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ స్పీకర్‌కు లేఖలు రాస్తూ, న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తోంది. అయినప్పటికీ ఫిరాయింపుల పర్వం ఆగడం లేదు.

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి లాంటి కీలక నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరిపోవడంతో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలినట్లయింది. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా బీఆర్ఎస్ ను వీడారు. దీంతో సీనియర్ నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడంతో బీఆర్ఎస్ క్యాడర్ క్రమంగా బలహీనపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉంటే మొన్న జరిగిన వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీని వీడి వెళ్లిన వారందరూ తిరిగి ఈ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. దీంతో మరికొంత మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఊతం ఇచ్చినట్లయింది. ఈ వ్యాఖ్యలు చేసి వారం కూడా కాకుండానే ఆరు మంది ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్ లోచేరుతున్నారంటే ఇది రాజకీయంగా పెను సంచలనమనే చెప్పాలి. అసెంబ్లీ సమావేశాల నాటికి బిఆర్ఎస్‌లో చీఇక..కాంగ్రెస్‌లో చేరిక ఖాయం కానుంది.

## రైతులకు తాము ఇచ్చిన హామీలు

# నెరవేరుస్తాం

రెచ్చగొట్టాలని చూస్తున్నాయి. దీన్ని తిప్పి కొట్టాలి. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే బేషజాలు లేకుండా వాటిని స్వీకరిస్తాం. రైతుభరోసా స్కీమ్‌పై ఎలాంటి అపోహలు వద్దని, ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి స్కీమ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. అందరి అభిప్రాయాలు తెలుసుకునేందుకే రైతు భరోసా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం దృష్ట్యా రైతు భరోసా కార్యక్రమాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని లక్ష్యంతో అందరి అభిప్రాయం, సలహాలు, సూచనలు తీసుకొని అన్ని జిల్లాలను క్రోడీకరించి చట్టసభలలో ప్రస్తావనకు తీసుకువచ్చి ఈ అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ది చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మేధావుల అభిప్రాయం మేరకే రైతుభరోసా అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగుకు పనికిరాని భూములకు రూ. 25 వేల కోట్ల రైతుబంధు ఇచ్చి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. సీఎం మనసులో రైతుల పంటలకు బీమా ఇచ్చే ఆలోచన ఉందన్నారు. మద్దతుధర అందించి రైతులకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా అమలు చేయడంలో ప్రతి

ఒక్కరి అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని, అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సముచిత ప్రణాళిక ద్వారా రైతు సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజా క్షేత్రంలో సూచనలు, సలహాలు తీసుకొని ప్రజల సమ్మతితో అమలు చేయడం జరుగుతుందని, ప్రజాధనాన్ని ప్రజలకు ప్రతినిధులుగా న్యాయబద్ధంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.దాదాపు 96 శాతం ఉన్న సన్న, చిన్న కారు రైతుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, వ్యవసాయంపై జీవనం సాగిస్తున్న రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలు అందించిన సలహాలు, సూచనలు, అభిప్రాయాలను అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రస్తావించి వారి అభిప్రాయాలను సైతం స్వీకరిస్తామని తెలిపారు. వ్యవసాయ భూమిలో కాలు పెట్టి చెమటోడ్చి సాగు చేసే రైతులకు న్యాయం జరిగేలా విధివిధానాలు రూపొందిస్తామని, నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సాగు రైతులకు పట్టాలు అందించడంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. రైతులందరికీ సమన్యాయం జరిగే విధంగా చూస్తామని, అభిప్రాయ సేకరణలో పలువురు సూచించిన 10 ఎకరాల పరిమితి, పట్టాదారుకు, కౌలు రైతుకు సమభాగంగా అందించడం వంటి పలు అంశాలను వెల్లడించడం జరిగిందని, అన్ని అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అసెంబ్లీలో చర్చించి అందరి అభిప్రాయం మేరకు రైతుకు లబ్ది చేకూరే విధంగా రైతు భరోసా అమలు చేస్తామని తెలిపారు.

## ఒడిషా నైనీలో సింగరేణి

# తవ్వకాలు





బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్‌కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంగుల్ జిల్లాలోని సింగరేణికి కేటాయించిన నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని భట్టి విక్రమార్క.. రాష్ట్ర అధికారుల బృందంతో ఒడిశా సీఎంతో ఆ రాష్ట్ర సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సింగరేణికి నైనీ బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాంజీకి వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని.. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. అప్పుడు అందజేసిన వినతిపత్రాలను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు అధిక సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకూ ఒడిశా సర్కారుకు ఆదాయం సమకూరుతుందని భట్టి.. ఒడిశా సీఎంకు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని చెప్పారు. అటవీ, ప్రైవేట్ భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని.. అది పరిష్కారమైతే సింగరేణి సంస్థ తవ్వకాలు ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో భూముల బదలాయింపు, విద్యుత్, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు తేడా లేదు





ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపాకు ఓట్లు, సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. ఆయన సొంత జిల్లాలోనూ భాజపాదే ఆధిపత్యం. పార్టీ ఓటు బ్యాంకు 14 నుంచి 35 శాతానికి పెరగడం సాధారణ విషయం కాదు. పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేక ప్రజాగ్రహానికి గురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది. ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దేవుడెరుగు.. ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని, రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపణలు చేశారు. బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని, బిఆర్ఎస్–బిజెపి ఎప్పటికి ఒక్కటి కాదు అని, కాంగ్రెస్–బిఆర్ఎస్ ఒక్కటి అని తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలే లక్ష్యంగా కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీలో చేరికలపై బీజేపీ కార్యవర్గం ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుం టామని బండి సంజయ్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సమావేశాలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోన్న సమావేశాల్లో లక్ష్మణ్, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల, గరికపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు ఎమ్మెల్యేలు, జిల్లాల అధ్యక్షులు, కార్పోరేటర్లు హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జరుగుతున్న మొదటి కార్యవర్గ సమావేశం ఇది. భవిష్యత్తు ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేలా ఒత్తిడి తీసికొచ్చే కార్యక్రమాలపై ఈ సమావేశాల్లో నేతలు దిశానిర్దేశం
చేయనున్నారు.

## సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు

# ఊరట

న్యూఢిల్లీ,జూలై12: సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ ఈడీ మనీలాండరింగ్ కేసులో ఆయనకు ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ కేసులో అరెస్టయినందున ఆయన తిహార్ జైల్లోనే ఉండనున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో తన అరెస్ట్ అక్రమం అని కేజ్రీవాల్ వేసిన పిటిషన్ ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసినట్టు జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం తెలిపింది. గత నెల 27వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైల్లో కేజ్రీవాల్ ఉన్నారు. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజ్రీవాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

# త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పి విలీనం

**హైదరాబాద్,జూలై12(అక్షరం న్యూస్):**
త్వరలో బీఆర్ఎస్ఎల్పీ.. కాంగ్రెస్‌లోవిలీనం కాబోతోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అహంకారపూరిత, నిరంకుశ విధానాలతో నడిచే బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని, అందులో ఉన్న వారెవరూ అక్కడే ఉండాలనుకోవడం లేదని అన్నారు. అందుకే స్వేచ్ఛ కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. శుక్రవారం నాడు ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బి÷ఖఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపారని విమర్శించారు. కేసీఆర్‌ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదన్నారు. ఒకవేల దొరికినా, గంటల తరబడి వెయిట్ చేయించేవారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్నారు. విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్‌లో చేరుతున్నారని వెల్లడించారు.కాంగ్రెస్‌లో అందరికి విలువ ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఉండేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం అంటే అసలు ఫండే లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. దోచుకున్న వారి వివరాలు త్వరలో బయట పెడతానన్నారు. 10 ఏళ్లలో కేటీఆర్ బినామీలు వేల కోట్లు దండుకున్నారని... త్వరలో సాక్షాలతో బయటపెడుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి ఆరు నెలల్లో అధికారంలోకి వస్తామని మేకపోతు గంభీరం చూపిస్తున్నారన్నారు. సొంత కుటుంబ సభ్యురాలు కవిత జైల్లో ఉంటే ఆమెను బయటకు తీసుకురాకుండా రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఎమర్జెన్సీపై కేంద్రం కీలక నిర్ణయం

జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు. ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, ఆడ్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

## బలమైన వ్యవస్థగా హైడ్రా

# రూపకల్పన

నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు
అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్,జూలై12(అక్షరం న్యూస్):**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. . ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు.

నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

## ఫిరాయింపుల గురించి మీరా మాట్లాడేది?

ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఫిరాయింపులను ప్రోత్సహించాలని మేం ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం లేదన్నారు. మేమెవరినీ పార్టీలోకి రావాలని కోరలేదన్నారు. అయితే కొందరు తమ ప్రాంత అభివృద్ధి కోసం వస్తామంటే ఎలా వద్దంటామని అన్నారు. గతంలో బీఆర్ఎస్ వేరే రకంగా చేరికలు చేసుకుంది. భయపెట్టి మా పార్టీ ఎమ్మెల్యేలను అప్పుడు బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కానీ, మేం అలాకాదు. ఇప్పుడు మేం ఎవరిని బెదిరించడం లేదు. వారంతట వారే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు వస్తున్నారు. నైతికంగా బీఆర్ఎస్‌కు ఇప్పుడు మమ్మల్ని అడిగే, మాట్లాడే హక్కు లేదు. సంక్షేమం, అభివృద్ధిలో చెప్పిన పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పాత్రదారులుగా ఉండేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుకు వస్తున్నారు' అని అన్నారు.

# కొత్త న్యాయ చట్టాల అమలుతో న్యాయ సంక్షోభం..

## మాస్ లైన్ సెమినార్...ప్రొఫెసర్ మురళీ కర్ణం..








**ఖమ్మం/తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్)**

జూన్ 1 నుంచి అమలవుతున్న నూతన నేర చట్టాలు వల్ల దేశంలో న్యాయ సంక్షోభం పెరిగిపోతుందని పౌర ప్రజాస్వామ్యక హక్కులు అణిచివేయబడతాయని నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ కర్ణం అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమినార్లు ఆయన ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి నేర చట్టాలు ఆమోదింప చేశారని వీటి పై సమగ్రమైన చర్చ వివరణలు విశ్లేషణ లేకుండా అమలు చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు .నేరాలకు సామాజిక ఆర్థిక పరిస్థితులు కారణమవుతాయని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులకు విచక్షణ అధికారాన్ని గత చట్టాలు కట్టభేడితే ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా చేశారని అన్నారు. పాలనలో కఠినమైన నిర్ణయాలు తీసుకునే ఉద్దేశం కేంద్రా ఉండబట్టే ఇలాంటి చట్టాలను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు . జీవించే హక్కును, పౌర స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఈ భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కొన్ని సెక్షన్లు కఠినతరం చేశారని ఆయన అన్నారు. పాలకులకు నిరంకుశ అధికారాన్ని కట్టబెట్టే చట్టాలు అమల్లోకి వస్తే పౌర ప్రజాస్వామిక స్వేచ్ఛ హక్కులు కూడా ఖననం చేయబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రాజ ద్రోహం చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తే దొడ్డిదారిన దేశద్రోహం చట్టం పేరు మీద ప్రవేశపెట్టారని ఈ చట్టం దేశ పౌరు ప్రజాస్వామిక సంస్థలపై ఎలా అమలు చేయనున్నారు. మనకి ఇట్లే అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సమగ్రంగా చర్చించకుండా ప్రతిపక్షాలతో చర్చలు చేయకుండా న్యాయవాద సంఘాలు సంస్థలతో మాట్లాడకుండా ఈ నిరంకుశ చట్టాలు తీసుకురావడం తో న్యాయ సంక్షోభం పెరిగిద్దమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుకు 14 రోజుల సమయం తీసుకోవడం, 14 సంవత్సరాలు శిక్ష ఉన్న యావ జీవవ కారాగార శిక్ష జీవిత ఖైదీగా మార్చి వేయడం. నిందితులు బైలు పొందటానికి అనేక ఆటంకాలు సెక్షన్లు తీసుకొచ్చారని ఆయన అన్నారు విస్తృత చర్చలు జరపాలని ఆయన పేర్కొరారు అనంతరం ఈ సభలో సీనియర్ న్యాయవాది. కొల్లి సత్యనారాయణ వి. కృష్ణమూర్తి, కె. రవి,సిఐసి సంఘం నాయకులు ఓరుగంటి శేషగిరి, మాస్ లైట్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సిఎల్సి జిల్లా కార్యదర్శి పావెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శిరీషాలు ప్రసంగించగా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు మంగతాయి శిరోమణి శోభ కే శ్రీను సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుంది...




## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

**ఖమ్మం /తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్)**

గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలోఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి గిరిజనుల కోసం అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా-శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆరోగ్య, పోలీస్, మిషన్ భగీరథ, ఎస్టీ సబ్ ప్లాన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన హాస్టళ్లను గురుకులాలుగా మార్చి, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల, ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. డా. అంబెడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం అమలుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ట్రైకార్ పథక లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. పోడు పట్టాలపై విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కొన్నిచోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని, పరిశీలించి న్యాయం చేయాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు, వసతులు కల్పించాలన్నారు. గిరిజన వికాసంపై గిరిజనుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉంచే స్వీపర్లు లేరని, క్లినింగ్, నిర్వహణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల వివరాలు సమర్పించాలన్నారు. గిరిజనుల కేసులపై వెంటనే స్పందించాలన్నారు. సింగరేణి, ఏన్కూరు మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేపట్టిన వారికి బిల్లులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎన్ని నిధులు మంజూరు అయినది, ఖర్చు, మిగులుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. గిరిజన భవన్ నిర్వహణ చేపట్టి, వాడుకలో తేవాలన్నారు. తండాలు, గ్రామ పంచాయతీ గా మారిన చోట, భవనాలు నిర్మించాలని, ఉపాధిహామీ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు తెలిపారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల ద్వారా గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు జరుగుతుందన్నారు. ఆర్వోఎఫార్ క్రింద 2022 లో క్రొత్త దరఖాస్తులు స్వీకరించి 6589 మందికి 13 వేల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. ఎకో టూరిజంలో గిరిజనులకే ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరివికాసం క్రింద 318 బోర్లు, అవసరమైన చోట్ల విద్యుత్ లైన్లు, మంజూరు చేశామన్నారు. జిల్లాలో 4800 మంది ఎస్టీ లకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 24647 మంది గిరిజనులకు ప్రతినెలా రూ. 6.85 కోట్ల చేయూత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. 18202 మంది గిరిజనులకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కు రూ. 21.86 కోట్లు ఇచ్చామన్నారు. ఉపాధి హామీ క్రింద గత సంవత్సరం రూ. 26.57 కోట్లు వేజ్ పేమెంట్ క్రింద గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. జిల్లాలో 1216 పాఠశాలల్లో 60380 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో 19181 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని, 4346 మంది ఉపాధ్యాయులు ఉండగా, 669 గిరిజన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. పిల్లలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బోధన ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 59500 మంది గిరిజన రైతులు ఉన్నట్లు, వారందరికీ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్ శాఖ ద్వారా 11 ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 6 కేసుల్లో విచారణ పూర్తి చేసినట్లు, మిగిలినవి విచారణలో ఉన్నట్లు తెలిపారు. 2020 నుండి ఇప్పటి వరకు 121 కేసుల్లో పరిహారం అందించినట్లు కలెక్టర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కి వేగంగా పథకాలు అమలుచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాపణలు తీసుకొని వచ్చిన వారినుండి, విజ్ఞాపణలు తీసుకొని, సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కమీషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి నరేశ్ కుమార్, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం /తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్)**

ఆగస్టు 3 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని, అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నిటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధా నించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి నియమిస్తుందని, ఇన్నోవేషన్ మిత్రులుగా జూలై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పని చేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో, విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హైరిజల్యూషన్), ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 3 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ జి. రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి...

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్







**ఖమ్మం /తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్)**

ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్, కిచెన్, టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కిచెన్ లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వినియోగం లోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, బోధన గురించి అడిగారు. పిఇటి, తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రాముఖ్యత వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్ రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరోద్దీన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు, వార్డెన్ రమా కుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 43వ డివిజన్లో సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛ కార్యక్రమం



**జ్యోతి నగర్ జులై 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ మేయర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ శుక్రవారం సందర్భంగా సీజన్ వ్యాధులు ప్రబలకుండా డివిజన్ లో స్వచ్ఛ కార్యక్రమం మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

43వ డివిజన్ ప్రజలకు ఇంటింటి ప్రచార కార్యక్రమం లో భాగంగా పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమం చేపట్టిన 43వ డివిజన్ కార్పొరేటర్ ధరణి స్వరూప జలపతి డివిజన్లోని వర్షాకాలం నేపథ్యంలో ఇంటి పరిసర పాత్రలో నీటుగా ఉంచుకోవాలని చెత్తాచెదారం మరియు నీటి నిలువలు ఉంచకూడదని దానివల్ల దోమలు సక్రమించి డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపి చెందుతాయని అందుకోసమని ఇంటి పరిశోధన ప్రాంతాల్లో నీటుగా ఉంచుకోవాలని డివిజన్ ప్రజలకు అవగాహన సదస్సు చేపట్టడం జరిగింది..ఈ కార్యక్రమంలో 43వ వార్డ్ ఆఫీసర్ శైలజ గారు అంగన్వాడీ టీచర్ మాధవి, ఆర్పి శ్రీ కల మరియు ఏఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ స్వరూప పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్లు స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ కి మోక్షం ఎప్పుడు...

**విద్యార్థుల హక్కులు కాల రాస్తారా...?**
**విడుదల చేయక పొతే అసెంబ్లీ... ముట్టడిస్తాం....**
**వి. వెంకటేష్ పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్)**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాని మరియు విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మధిర పట్టణం లోని బస్టాండ్ నుండి అర్. వి కాంప్లెక్స్ మీదుగా వందలాది మంది విద్యార్థులతో ప్రదర్శన గా వై. యస్. అర్ చౌరస్తా వరకు నిర్వహించి అనంతరం ,మానహారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు విద్యారంగానికి పెద్ద పీఠం వేస్తాం అని అధిక నిధులు కేటాయిస్తాం అని ప్రలోబలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి అధికారం చెప్పట్టి ఆరు నెలలు అవుతున్న నిధులన్నీ పెట్టుబడుల పేరుతో, ఋణ మాపి పేరుతో కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలలు గడుస్తున్న కనీసం విద్యాసంస్థల్లో పాఠశాలలు, కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు కళాశాలలో విద్యని అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది ఇచ్చినటువంటి హామీలను ఈ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెడతామని అన్నారు. కానీ నేటికీ అమలకు ఆచరణ కు నోచుకోలేదాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 8 వేల కోట్ల రూపాయలు పైగా పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని వారు అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఇ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను







అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విద్యా రంగానికి ఓరిగిందేమి లేదని ఆయన వారు ప్రభుత్వన్ని ఎద్దువ చేశారు. తక్షణమే రాష్టంలో నెలకొన్న విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని అలాగే పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్లు స్కాలర్షిప్స్ %ఒ% రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం అని అసెంబ్లీ ముట్టడికి కూడా వెనకాడ బొమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ నాయకులు అనూష, శైలజ, స్పందన, సాయి, రాకేష్, సురేష్, అనిల్ , మనోజ్, కావేరి, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్‌ను కలిసిన పెద్దపుల్లి కిషన్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా నియమితులైన జ్ఞానేశ్వర్‌ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కిషన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దపుల్లి కిషన్ జ్ఞానేశ్వర్‌కు పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ.. ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా జ్ఞానేశ్వర్ నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్‌ల సంక్షేమానికి మరింత చొరవతో జ్ఞానేశ్వర్ పని చేయాలని ఆకాంక్షించారు.

## తిరుమల వెంకటేశుడిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం తెల్లవారుజామున తిరుమల శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు ప్రజలు సుఖంగా ఉండాలనిఆ ఆకాంక్షించినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల ప్రజలు సస్యశ్యామలం కావాలని కోరుకున్నట్లు వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : నార్సింగి వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు






రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ : సీజనల్ వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడేను నిర్వహించడం ఎంతో ఉపయుక్తమని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఫ్రైడే డ్రైడేను రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయన్నారు. వాటిని అరికట్టడమే ధ్యేయంగా ఫ్రై డే డ్రైడేను నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా డ్రైనేజీ నీరు, రోడ్లపై నీరు నిలిచిపోవడం, టైర్లలో, తొట్టెల్లో నిలిచిపోయే నీటిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమం నుంచి ప్రజల నుంచి సహకారం చాలా అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, శ్రీనివాస్, ఏఎన్ఎం నిర్మల, అషావర్కర్ సుజాత, శానిటేషన్ సూపర్వైజర్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడే

### : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ :**
అంటువ్యాధుల నివారణ కోసమే చేపట్టిన కార్యక్రమం ఫ్రైడే డ్రైడే అని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం సీజనల్ వ్యాధుల ప్రాబల్యాన్ని తగ్గించడంలో భాగంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కార్పోరేషన్‌లోని 22 డివిజన్‌లలో నిర్వహించారు. అందులో భాగంగా కార్పోరేషన్ పరిధిలోని 12 వ డివిజన్ హిమాయత్ సాగర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ పూలకుండీలలో నీళ్ల తొలగింపు, టైర్లలో నిలిచిన నీరు, కుండలలో ఉన్న నీరు వంటి వ్యర్థాలను తొలగించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో 12 వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం రాము, 8 వ డివిజన్ కార్పొరేటర్ భూపాల్ గౌడ్, కమిషనర్ బి.శరత్ చంద్ర ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రకుంట అభివృద్ధి చేస్తాం : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ : ఎర్రకుంట చెరువు అభివృద్దే తమ ప్రధాన ధ్యేయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం గ్రీన్ యాత్ర సంస్థతో ఎర్రకుంట అభివృద్ధి పనులను ప్రారంభించారు. అందులో భాగంగా వాకింగ్ ట్రాక్, 40 వేల చెట్లతో గ్రీనరీని పెంచడంతో పాటు కట్ట దగ్గర రిటర్నింగ్ వాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎర్రకుంట అభివృద్ధికి అన్ని విధాలుగా చొరవతో చూపుతున్నట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని వెల్లడించారు. సాధ్యమైనంత త్వరగా ఎర్రకుంట చెరువు పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు లతా సురేష్ గౌడ్, ముద్దం రాము, స్థానికులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

### నిందితులను కఠినంగా శిక్షించాలి

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 12(అక్షరం న్యూస్):**
కులం పేరుతో దూషించిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ కు చెందిన బొల్లంపల్లి రాజు పై భూ సమస్యలో అదే గ్రామానికి చెందిన సిరికొండ గోపాల్, సిరికొండ భూమయ్య, సిరికొండ లక్ష్మి గత మూడు రోజుల క్రితం కులం పేరుతో దూషించారు. దీంతో బొల్లంపల్లి రాజు శుక్రవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. జరిగిన ఘటనపై దళిత సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ సాక్షిగా శుక్రవారం దళిత నాయకులు నిరసన చేపట్టారు. కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళితులపై దాడులు జరగకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో దళిత నాయకులు ద్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, తూముల సదానందం, ఎల్తూరి ప్రేమ్ రాజ్, గజ్జల రమేష్, పచ్చునూరి కర్ణాకర్, సదానందం, గడిపె అరుణ్, చిరంజీవి, చంటి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి అడ్డుకట్టలను తొలగించండి

### హరియాణా ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జూలై12: హరియాణాలోని అంబాలా సమీపంలో శంభూ సరిహద్దు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఒక హైవేను అడ్డుకునేందుకు రాష్ట్రానికి ఏ అధికారం ఉంది అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల తో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో దిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్‌-హరియాణా హైకోర్టు కూడా బుధవారం ఆదేశించింది. ఫిబ్రవరిలో ఖనౌరీ సరిహద్దు వద్ద హరియాణా పోలీసులు, రైతుల మధ్య జరిగిన ఘర్షణల్లో యువ రైతు శుభ్‌కరణ్ సింగ్ మృతి చెందారు. ఆయన మృతిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని మార్చి 7న హైకోర్టు నిర్ణయించింది. దీన్ని సవాలు చేస్తూ హరియాణా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. హైకోర్టు జారీ చేసిన బారికేడ్ల తొలగింపు ఆదేశాలనూ సవాల్ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండని జస్టిస్ భూయాన్ ఆదేశించారు. మీరు హైకోర్టు ఆదేశాలను ఎందుకు సవాల్ చేయాలనుకుంటున్నారు? రైతులూ ఈ దేశ పౌరులే. వారికి ఆహారం, మంచి వైద్యం అందించండి. వారు వచ్చి నినాదాలు చేసి, తిరిగి వెళ్లిపోతారు' అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. బహుశా మీరు రోడ్డు మార్గంలో ప్రయాణించరేమో! అని ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి వ్యాఖ్యానించగా.. తాను అదే దారిలో రాకపోకలు సాగిస్తానని బదులిచ్చారు. అయితే.. మీకూ ఈ ఇబ్బందుల గురించి తెలిసే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. తదుపరి చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని హరియాణా ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## తెలంగాణలో బిజెపిదే ఇక అధికారం

### 1500 రోజుల ప్రణాళికతో ఉన్నాం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్




హైదరాబాద్,జూలై12: తెలంగాణలో సామాన్య కార్యకర్త సీఎం అయ్యే అవకాశాలున్నాయని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే సామాన్యుడు సీఎం అవుతాడని చెప్పారు. బీజేపీలో చేరిన వారంతా పాత నాయకులేనని అన్నారు. మల్కాజ్‌గిరి ఈటల రాజేందర్ పార్టీలో కొత్త నాయకుడు కాదు.. పాత నేత అయిపోయారని అన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ బలపడిందని చెప్పారు. బీజేపీ కార్యవర్గ సమావేశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ... కేరళలో బీజేపీ ఖాతా తెరిచిందని.. తమిళనాడులో మెరుగైన ఓటు బ్యాంక్ సాధించామని వివరించారు. తెలంగాణలో బీజేపీని నెంబర్ వన్ పార్టీగా మార్చేందుకు తమ దగ్గర 1500 రోజుల ప్రణాళిక ఉందని ప్రకటించారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని తరచూ అవమాన పరిస్తుందని మండిపడ్డారు. ఎన్డీఏ అధికారంలో ఉన్నని రోజులు రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్ననీ రోజులు రిజర్వేషన్లకు ఎటువంటి డోక లేదని తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రభుత్వం హిందూ విరోధి అని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ కోసం బీజేపీ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. గత పదేళ్లుగా ఒక కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో పోలింగ్ బూత్ లెవెల్‌లో బీజేపీని మరింత బలపర్చాల్సిన అవసరం ఉందని వివరించారు. పార్టీలో కొత్త పాత లేదని చెప్పారు. కాంగ్రెస్ - బీ ఆర్ఎస్‌లకు నిద్ర పట్టకుండా చేస్తేనే బీజేపీ ఫస్ట్ స్థానంలోకి వస్తుందని పిలుపునిచ్చారు. ఊర్లో ఉన్న ప్రతి సమస్యను బీజేపీ కార్యకర్త సామరస్యంగా పరిష్కరించాలని కోరారు. టాప్ 5 ఎకనామిక్ సిటీస్‌లో హైదరాబాద్ ఉందని తెలిపారు. కార్యవర్గ సమావేశంలో కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, రఘునందన్, ఈటెల, డికె అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సి లలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు
- నంది మేడారం పి.హెచ్.సి ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-12 అక్షరం న్యూస్

పి.హెచ్.సి.లలో ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరినీ పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, చెక్ అప్ 100 శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు వ్యాధుల చికిత్స నిమిత్తం అవసరమైన మందులు, వ్యాధి పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సీజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, మేడారం వైద్యాధికారి డాక్టర్ సుష్మిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గ్రామాలకు సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించాలి
- విద్యాసంస్థలకు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ధర్మారం మిషన్ భగీరథ 10 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ఫిల్టర్ హౌస్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-12 అక్షరం న్యూస్

మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ఫిల్టర్ హౌస్ పరిధిలో జనావాసాలకు నాణ్యమైన త్రాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారంలోని మిషన్ భగీరథ 10 ఎం.ఎల్.డి నీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధర్మారం 10 ఎం.ఎల్.డి నీటి శు ద్ధి కేంద్రం ద్వారా త్రాగునీరు అందుతున్న జనావాసాల వివరాలు, త్రాగు నీటి సరఫరా చర్యలు, నీటి శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షల నిర్వహణ వంటి అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి గ్రామానికి, జనావాసానికి అవసరమైన మేర శుద్ధి చేసిన త్రాగునీరు సరఫరా పకడ్బందీగా జరగాలని అన్నారు. త్రాగునీటి సరఫరా కోసం ఎక్కడైనా అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. గ్రామాలకు సరఫరా చేసే త్రాగునీటి నాణ్యత అంశంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజూ గ్రామాలలో సరఫరా చేసే త్రాగునీరు నాణ్యతను ల్యాబ్ లో పరీక్షించి రిపోర్ట్ రికార్డు చేయాలని అన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీరు సరఫరా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రెండు మేకలు మృతి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 12 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచెర్ల గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్ వద్ద శుక్రవారం రెండు మేకలు మృతి చెందాయి. యజమాని ఒర్రె సురేష్ మేకల మంద మేతకు ఈ ప్రాంతంకు వచ్చాయి. కల్వచెర్ల గ్రామంలోని చీమల చెరువు ప్రాంతంలో 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ (ఏస్.ఎస్-96) వద్ద మేస్తుండగా,అక్కడ ఉన్న విద్యుత్ తీగలు తాకడం తో రెండు మేకలు మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.24 వేలు ఉంటుందని బాధితుడు సురేష్ తెలిపారు. విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా,రత్నాపూర్ జే.ఎల్. ఎం తిప్పిరిశెట్టి.రమేష్ పరిశీలించి, ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

# సంత టెండరు రద్దు చేసి మరల టెండర్ పిలవాలి

- సిండికేట్ గా మారి దోచుకుంటున్న కాంట్రాక్టర్లు
- ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి కుటుంబ సభ్యుల వ్యవహారంపై విచారణ జరిపించాలి
- మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న సిండికేట్ కాంట్రాక్టులు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జులై.12/ అక్షరం న్యూస్బీ కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడే విధంగా నిర్వహించిన వారాంతపు సంత టెండరు ప్రక్రియను వెంటనే రద్దు చేసి తిరిగి కొత్తగా టెండర్ నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న వారాంతపు సంత, దినసరి మార్కెట్ టెండర్ వేలం ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి, నియోజక వర్గంలో ఏ నాయకుడు గెలిస్తే ఆ నాయకుడి పంచకు చేరి ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని విమర్శించారు. కొత్తగూడెం పట్టణ నడి బొడ్డున ఉన్న రైతు మార్కెట్ స్థలాన్ని తప్పుడు ధ్రువ పత్రాలని సృష్టించి కాజేయాలని చూసిన వ్యక్తి ఇప్పుడు కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో టెండర్ నిర్వహించగా రూ.50,00,000 పైగా టెండర్ పలుకగా, ఈఏడాది 34,46,079 ధరను నిర్దేశించాగా కేవలం 8,61,000 రూపాయలకు మాత్రమే టెండర్ దాఖలు చేసి మున్సిపల్ ఆదాయానికి గండి పడేలా చేస్తున్నారని వివరించారు. ఈ విషయమై ఈనెల 9వ తేదిన జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల నిర్వహించిన వారాంతపు సంత టెండరు ప్రక్రియను రద్దు చేసి మరల టెండర్ నిర్వహించాలని, సిండికేట్ గా మారిన ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి కుటుంబ సభ్యుల వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, వంగా రవిశంకర్, కొండపాక మోహన్ రావు, సమీర్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది

- పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి కేఎల్ఆర్....
- లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకోవాలి...వందేళ్లైనా అయనా జ్ఞాపకాలు మర్చిపోలేం...
- లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.12/ అక్షరం న్యూస్: కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమరజీవి కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా శుక్రవారం స్థానిక కెఎల్ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదిని, లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తి గా ఒక్కపడు విద్యార్థి నాయకుడుగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించిన వ్యక్తని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. వందేళ్లైనా లక్ష్మారెడ్డి జ్ఞాపకాలు మర్చిపోలేనని తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, ఆదినారాయణ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలి

-డీ.ఎల్.పీ.ఓ వేణుగోపాల్ రెడ్డి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 12 అక్షరం న్యూస్:**

ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మంథని ఇంచార్జ్ డీ.ఎల్.పీ.ఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం డ్రై డే-ఫ్రైడే లో భాగంగా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ ప్లాస్టిక్ బాటిల్స్ లో, కొబ్బరి బోండాలలో, పాత టైర్లలో ఇతర ప్రదేశాలలో మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు. ఈ నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి డెంగ్యూ ప్రాణాంతక రోగాలకు కారణమవుతాయని అన్నారు. ఇంట్లోకి దోమలు రాకుండా దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. గ్రామపంచాయతీలో మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని, మురుగునీరున్న ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్,ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి, సెక్రటరీ పెండ్లి రమ్య,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, ఆశ వర్కర్ లు అంగూరి విజయ లక్ష్మి, మేడ స్వరూప పాల్గొన్నారు

## ఏ ఎస్పి, శేషాద్రిని రెడ్డి కి. సిపిఎం పార్టీ నాయకుల శుభాకాంక్షలు...!



ాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ సిపిఎం పార్టీ నాయకుల ఆ ద ్వ ర ్య ం లో మర్యాదపూర్వకంగా ఏ ఎస్ పి, శేషాద్రి రెడ్డి ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి వేములవాడ కు నూతనంగా ఏఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సందర్భంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ వేములవాడ డివిజన్ నాయకులు, పట్టణ కార్యదర్శి ముక్తి కాంతా అశోక్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జవాజి విమల, ఎగమటి ఎల్లారెడ్డి, గురజాల శ్రీధర్, మరియు సిపిఎం పార్టీ నాయకులు చిలుక బాబు, రామంచా అశోక్, ఎలిగేటి రాజశేఖర్, మరి సిఐటియు నాయకులు, గుర్రం అశోక్, మల్యాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మేజిక్ ఫెస్టివల్' కు గోదావరిఖని ఇంద్రజాలికులు





విశిష్ట మెజీషియన్ అవార్డు అందుకోనున్న మేజిక్ రాజా




జ్యోతి నగర్ జులై 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న ఆదివారం ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరగనున్న 40వ ఇంద్రజాల మహోత్సవం (రూబీ జూబ్లీ)..అమరావతి మేజిక్ ఫెస్టివల్ కు స్థానిక ఇంద్రజాలికులు మేజిక్ రాజా, మేజిక్ హరి హాజరుకానున్నారు. దాదాపు 42 సంవత్సరాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను ఈ ఉత్సవంలో నిర్వాహకులు, అతిధుల చేతుల మీదుగా మేజిక్ రాజాకు 'విశిష్ట మెజీషియన్' అవార్డును ప్రధానం చేయనున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాల నుండి 150 మందికి పైగా ఇంద్రజాలికులు హాజరవుతున్న ఈ ఉత్సవంలో ఇంద్రజాల రంగంలో కొత్తగా వచ్చిన అంశాలపై శిక్షణ, సీనియర్లకు, జూనియర్లకు పోటీలు, ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న వారికి పురస్కారాల ప్రదానోత్సవం, సన్మాన-సత్కారాలు ఉంటాయి.. తమతోపాటుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఎస్.మల్లేశం, యతిరాజ్ కాస, ఎన్. మల్లేశం, కాంతారావు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు మేజిక్ రాజా తెలిపారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

**-పెద్దపల్లి పంచాయతీ అధికారి ఆశాలత**



పెద్దపల్లి జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించామని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. శుక్రవారం రామగిరి మండలం రాజాపూర్,సుందిళ్ళ, నాగపల్లి గ్రామంలో డ్రై డే-ఫ్రైడే సందర్భంగా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు రాకుండా చూడాలని ఆమె సూచించారు. మురికి కాలువలను శు భ్రపరచాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆమె కోరారు. తాగునీటికీ క్లోరినేషన్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటి చుట్టు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానులదే అని అన్నారు. దీనిపై పంచాయతీ సెక్రటరీలు వారందరికీ అవగాహన కల్పించాలన్నారు.ఇంటి చుట్టూ ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి బోండాలు, పాత టైర్లు వంటివి ఉంటే వాటిలో వర్షపు నీరు చేరి, దోమలకు నిలయంగా మారుతుందన్నారు.ఇంటి పరిశుభ్రత పై ఇంటి యజమానికి అవగాహన పెంచుకోవలిని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం లో భాగంగా భారీగా మొక్కలు నాటుతామని అన్నారు. గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగించలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీ. శైలజ రాణి,ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి, సెక్రటరీలు పురెళ్లి ఆకాష్,గొర్రె.సంతోష్, వనిత పాల్గొన్నారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు చిన్నారులకు 35 వేల ఆర్థిక సహాయం....!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పూజ కిషన్ దంపతులకు పదేళ్ల క్రితం వివాహం జరగగా వారికి మణిదీప్ (6), కూతురు దివ్యశ్రీ (2) చిన్నారులు ఉన్నారు, తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో విధి వక్రించి అనారోగ్య కారణాలతో తల్లి పూజ 5 నెలల క్రితమే మృతి చెందగా తండ్రి ఈనెల 2న అనారోగ్య కారణాలతో కిషన్ మృత్యువాత పడ్డాడు. తల్లితండ్రులు ఇద్దరు కేవలం 5 నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో మణిదీప్, దివ్యశ్రీలు ఇద్దరు అనాథలు అయ్యారు. విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు ట్రస్టు మరియూ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు మనవతా దృక్పథంతో స్పందించి దాదాపు 35వేల రూపాయల వరకు విరాళాల రూపంలో అందించడంతో 35వేల రూపాయల చెక్కును కిషన్ కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, బెజ్జంకి రవీందర్, గొంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, గొండ ప్రసాద్, కోడిమ్యాల, తిప్పాయి పల్లికి సంబంధించిన పులి వెంకటేష్ గౌడ్, కోరండ్ల నరేందర్ రెడ్డి, ల్యాగల రాజేశం, దుబ్బాక శ్రీనివాస్, బొక్కెన కృష్ణకుమార్, దేవదాస్, కొత్తూరు స్వామి, బైరి వెంకటి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దంపతులను హత్య చేసిన నాగరాజు ను ఉరి తీయాలి...

**భూక్యా హరినాయక్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి...**




మహబూబాబాద్ /గార్ల /జులై 12/అక్షరం న్యూస్...

గిరిజన దంపతులను హత్య చేసిన దుండగుడు నాగరాజును వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. గిరిజన దంపతులను హత్య చేసిన నాగరాజుని ప్రజాక్షేత్రంలో ఉరి తీయాలని కోరారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతల తండాలో గిరిజన దంపతులు బానోతు శ్రీను, భార్య బానోతు సుగుణ ఇంటి బయట నిద్రిస్తుండగా మేకల నాగరాజు ఆలియాస్ బన్నీ రాత్రి రెండు గంటల సమయంలో మరణ ఆయుధాలతో ఇంటికి వెళ్లి వారిని హత్య చేశారని, ఇద్దరిని గొంతు కోసి చంపేశాడని అటువంటి దుర్మార్గుడుని వెంటనే అరెస్టు చేసి,శిక్షపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అమాయక గిరిజనులపై దాడి చేసి హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి గిరిజన కుటుంబాన్ని న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ గిరిజనులపై హత్య, అత్యాచారం,దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ మండలంలో గిరిజన యువకుడిని అకారణంగా అరెస్టు చేసి చేయి చేసుకున్న ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలంలోని స్థానిక డోర్నకల్ రోడ్డుపై రాస్తారోకో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మాలోత్ శాంతి కుమార్,నాయకులు ఆర్.వీరన్న,ఎల్. శ్రీను,ఆర్.రాజేష్,బి. వెంకన్న,డి. లక్ష్మి,బి. ఘంసి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పోలీసుల దాడి సరికాదు



సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

జ్యోతి నగర్, జూలై 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఓయూలో నిరుద్యోగుల ఆందోళన కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై పోలీసులు దాడి చేయడం సరికాదని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. గత కొద్దిరోజులుగా నిరుద్యోగులు, విద్యార్థుల తమసమస్యలు పరిష్కరించాలని నిరసనలు , ధర్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా బుధవారం ఓయూలో జీన్యూస్ ప్రతినిధి శ్రీచరణ్‌పై, బల్కంపేట్ దేవాలయంలో మహిళా జర్నలిస్టుపై, గాంధీ దవాఖానలో కెమెరామెన్‌పైనా.. పోలీసులు వరుసగా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై పోలీసుల తీరు మంచిదికాదని హెచ్చరించారు.

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- **నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం...**
- **ఎస్పీ రోహిత్ రాజు..**



భద్రాద్రి కొత్తగూడెం/కొత్తగూడెం/జూలై12/అక్షరం న్యూస్ :

పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు,రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదు అయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతి విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, భద్రాచలం సీఐ సంజీవరావు, దుమ్ముగూడెం సీఐ అశోక్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇల్లందు సీఐ సత్యనారాయణ,అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంచినీటి సౌకర్యం కల్పించాలి...






- **కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి...**
- **కళాశాల లో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి...**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్...**

మహబూబాబాద్ /గార్ల /జులై 12/అక్షరం న్యూస్...

గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంచినీటి సౌకర్యం కల్పించి, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనీ, కళాశాల కు ప్రహరీ గోడ నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాగం లోకేష్, వెలుగు శ్రావణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏఐఎస్ఎఫ్ మహబుబాబాద్ జిల్లా సమితి ఆద్వర్యంలో గార్ల మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్దులతో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, కార్యదర్శి వెలుగు శ్రావణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అదికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పై దృష్టి పెట్టాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాలలో విద్యారంగం మొత్తం భ్రష్టు పట్టిందని అన్నారు గత ముఖమంత్రి నిండు అసంబ్లీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్స్ బకాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు స్తానికంగా గార్ల జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కళాశాల లో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరి గోడను నిర్మించాలని, మరియు మండల కేంద్రంలో ఎస్ఎమ్ఎచ్ వసతి గృహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను కోరారు .ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్దులు అర్దాకలితో అలమటిస్తున్నారని వారికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మద్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని హెచ్చరించారు సమావేశం అనంతరం ఏఐఎస్ఎఫ్ కళాశాల నూతన కమిటి ఏర్పాటు చేయడం చేశారు. అద్యక్షులు గా సాంబశివ, కార్యదర్శిగా వి.సాయి, గర్ల్స్ కన్వీనర్ గా దివ్య, కో కన్వీనర్ గా ఉషా లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంంలో మేక వెంకటేష్, చెలువూరి వికాస్, డి. సంతోష్, డి.గనేష్,వి. పాండు, సురేష్, చరన్, ప్రేమ్ చంద్, గవాస్కర్ వెంకటేష్, సంతోష్, ఆదిత్, హరిష్, వేణు తదితరులు పాల్గొన్ననారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులపట్ల తక్షణమే స్పందించాలి....!






- **సైబర్ మోసాలు, మాధకద్రవ్యాల పట్ల కలుగు అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**
- **వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్., ఐపిఎస్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ శుక్రవారం రోజున తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...

ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలన్నారు.స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్థాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని,అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు.

రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్ధల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్,ఎస్.ఐ అంజయ్య సిబ్బంది అన్నారు.

## రాధక్క నడిచిన ప్రతిఘటన పోరాట బాటే, భారత ప్రజల విముక్తి బాట...

- **గోదావరి లోయ ప్రతిఘటనా పోరాట నేత రాధక్కకు విప్లవ జోహర్లు...**
- **రాధక్క సంతాప పోస్టర్ ఆవిష్కరణ...**
- **గౌని ఐలయ్య సిపిఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి...**




మహబూబాబాద్ /గార్ల /జులై 12/అక్షరం న్యూస్...

గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట నిర్మాత, భారత విప్లవోద్యమ అగ్రనేత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా, గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్రను పోషించిన రాధక్క అమరత్వాన్ని స్మరిస్తూ సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ విప్లవ జోహర్లు అర్పిస్తూ, వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే సంతాప సభ పోస్టర్ ను బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు ఈ పోస్టర్ ఆవిష్కరణను ఉద్దేశించి సిపిఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ, భారత విప్లవోద్యమ చరిత్రలో ప్రతిఘటనా పోరాటానికి ఎంతో ప్రాధాన్యత వున్నదని,మంథని మహదేవ్ పూర్ నుండి శ్రీకాకుళం వరకు గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిఘటనా పోరాటంలో రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు ఆదివాసీ,గిరిజనుల కోసం గోదావరి లోయలో అసమాన త్యాగాలతో సాగిన ఉద్యమానికి పుల్లారెడ్డితో కలిసి నాయకత్వం వహించిన రాధక్క చివరి శ్వాసవరకు ప్రతిఘటనా పోరాట రాజకీయాలతోనే కొనసాగిందన్నారు. సీపీ మరణాంతరం ఆయన విలువైన రచనలను వాల్యూమ్ లుగా ముద్రించి రాధక్క విప్లవ శ్రేణులకు అందించిందన్నారు.ఆమె మరణం విప్లవోద్యమానికి తీరని లోటని,ఆమె నడిచిన ప్రతిఘటనా పోరాట బాటే భారత ప్రజల విముక్తి బాటని, ఆమార్గంలో పయనించటమే రాధక్కకు అర్పించే ఘన నివాళని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,పి వై యల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం,పార్టీ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, జెరిపోతుల బుచ్చయ్య, కోనూరి యుగేందర్,నిడికొండ మహేశ్,ఎనుగుల మురళీ ,బీరెడ్డి సంగయ్య,వీరబోయిన ఐలయ్య,ఊకె శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశం నీ హద్దురా..హిందీ వర్షన్

### గ్రాండ్‌గా విడుదలైన సర్ఫీరా




హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం సర్ఫీరా. సుధా కొంగర –సూర్య కాంబోలో వచ్చిన సూరారై పోట్రు (ఆకాశం నీ హద్దురా)కు హిందీ రీమేక్‌గా తెరకెక్కింది. సూర్య కీలక పాత్రలో నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ సందర్భంగా సూర్య తన సంతోషాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. సర్ఫిరా మనందరికీ ఎప్పటికీ ముఖ్యమైన సినిమాగా ఉంటుంది. అక్షయ్‌కుమార్ సార్ మీ 150వ సినిమాగా సర్ఫిరాను ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు. మీరు సినిమాలో జీవించేలా చేశారు. సుధాకొంగర మీరు చాలా ఏండ్లుగా కలలు కన్న మా సినిమా ఇప్పుడు థియేటర్లలో ఉండటం ఆనందంగా ఉంది. ఇక రాణిగా రాధికామదన్ అద్భుతంగా కనిపించారు. మా సర్ఫిరా నటీనటులు, టీం మెంబర్స్‌కు శుభాకాంక్షలు.. అంటూ ట్వీట్ చేశాడు సూర్య. కెప్టెన్ గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకుంటూ.. పరేశ్ రావల్, జీవీ ప్రకాశ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు సూర్య. మరి సర్ఫిరా కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి. ఇప్పటికే లాంఛ్ చేసిన సర్ఫిరా ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని అబండెన్షియా ఎంటర్‌టైన్‌మెంట్, సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, కేప్ ఆఫ్ గుడ్ ఫిలిమ్స్ సంయుక్తంగా తెరకెక్కించాయి. తనిష్క్ బాగ్చీ, జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు.

## 15 నుంచి సర్దార్-2 షూటింగ్ స్టార్ట్






హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
కథను నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ నటుడు కార్తీ . ఈ స్టార్ హీరో కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలతోపాటు క్యూరియాసిటీ పీక్ స్టేజ్‌లో ఉంటుందని ప్రత్యేకించి చెప్పవవసరం లేదు. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తి టైటిల్ రోల్‌లో నటించిన సర్దార్ బాక్సాఫీస్ ను షేక్ చేసిందని తెలిసిందే. ఇప్పుడిక సీక్వెల్ సర్దార్ 2 కూడా వచ్చేస్తుంది. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే
సర్దార్ 2 ఎప్పుడెప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం క్రేజీ వార్త రానే వచ్చింది. సర్దార్ 2 పూజా కార్యక్రమం ఇటీవలే చెన్నైలో ప్రారంభమైంది. జులై 15 నుంచి సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ పూజా సెర్మనీ స్టిల్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చెన్నైలో వేసిన భారీ సెట్‌లో సర్దార్ 2 షూటింగ్ కొనసాగనుంది. సీక్వెల్‌ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో కనిపించబోతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మూవీకి యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్.

## ఆర్‌సి16 కోసం శివరాజ్‌కుమార్ పోస్టర్ విడుదల



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నెక్ట్స్ పాన్ ఇండియా చిత్రం ఆర్‌సి 16 కోసం.. 'ఉప్పెన' ఫేమ్, యంగ్ ట్యాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తో చేతులు కలిపిన విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై వెంకట సతీష్ కిలారు హై బ్జడెట్‌తో భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రం గత నెలలో హైదరాబాద్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర అప్డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు. శుక్రవారం కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ జన్మదినం సందర్భంగా సినిమాలో ఆయన లుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలుగు సినిమాల్లోకి ఆహ్వానిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్ రిలీజ్ చేశారు.

# తనకు తానే సాటి అనిపించుకున్న కమల్

### అవినీతి పోరాటంతో మరోమారు మెస్మరైజ్




హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
నటనలో ఏ మాత్రం తనకు సాటిలేదని కమలహాస్ మరోమారు నిరూపించాడు. శంకర్ మార్క్ సినిమాతో చాలా ఏళ్ల తరవాత మరోసారి అవినీతిపై పోరాటంచేశారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ప్రయోగాలు చేసే విషయంలో ఎంతటి రిస్క్ అయినా చేసే యాక్టర్లలో కమల్ హాసన్ ముందుంటాడు. అవినీతి, లంచం లాంటి అంశాలను కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో భారతీయుడు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై చూపించి.. అప్పట్లోనే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు దర్శకుడు శంకర్. మళ్లీ 28 ఏండ్ల తర్వాత అదే కథాంశంతో తెరకెక్కించిన సీక్వెల్ ఇండియన్ 2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో భారతీయుడు 2గా విడుదలైంది. అవినీతి అంశాల చుట్టూ తిరిగే సన్నివేశాలతో శంకర్ స్టైల్‌లో మొదలవుతుంది ఇండియన్ 2. మెల్లగా సిద్దార్థ్ సింపుల్ ఇంట్రడక్షన్‌తో సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇస్తాడు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకీ ఎలా పెరిగిపోతుందో తెలియజేసేలాసిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తుంటారు. అటు నుంచి రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం ఉంటుంది. కట్ చేస్తే.. కథ తైవాన్‌కు మారిపోతుంది. ఇక మొదటి సాంగ్ టైం.. క్యాలెండర్ సాంగ్‌తో బాలీవుడ్ యాక్టర్ గుల్షన్ గ్రోవర్ స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. అసలు ఇండియన్ 2ఎంట్రీ ఎప్పుడెప్పుడు ఉంటుందా..? అని ఎదురుచూస్తున్న ప్రేక్షకుల కోసం ఉలగనాయగన్ వస్తాడు. సేనాపతిగా ఎంట్రీ ఇచ్చిన కమల్ హాసన్ మార్షల్ ఆర్ట్స్‌లో స్కిల్స్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేసే సన్నివేశాలు ఉంటాయి. ఇక అవినీతి రాజ్యమేలుతున్న భారతదేశంలోకి సేనాపతి ప్రవేశం అనివార్యమైన సందర్భంలో ఇండియాలో ల్యాండింగ్ అవుతాడు సేనాపతి. ఇప్పుడు సేనాపతిగా టైటిల్ రోల్‌ను ఎలివేట్ చేసేలా తాత వస్తడే సాంగ్ ఉంటుంది. శంకర్ మార్క్ విజువల్స్‌తో గ్రాండ్‌గా సాగే ఈ పాట సినిమాకు హైలెట్‌గా చెప్పొచ్చు. అనంతరం సిద్దార్థ్ అండ్ గ్యాంగ్‌పై వచ్చే కొన్ని సన్నివేశాలుంటాయి. ఇక బాబీ సింహా చుట్టూ తిరిగి ఇన్వెస్టిగేటివ్ సన్నివేశాలతో సెకండాఫ్ షురూ అవుతుండగా.. మరోవైపు రకుల్ ప్రీత్ సింగ్ ఫ్యామిలీ సీన్లు వస్తాయి. అప్పటిదాకా ఒక మాదిరిగా సాగిన కథ కొంచెం సీరియస్ మూడ్‌లో వచ్చేస్తుంది. కొన్ని భావోద్వేగ సన్నివేశాల తర్వాత కీలక మలుపు ఎంటో తెలుస్తోంది. కమల్ హాసన్ చేజింగ్ సీక్వెన్స్, ముష్కరమూకలతో ఫైట్ సీక్వెన్స్ వన్ మ్యాన్ షోలా సాగుతుంది. చిన్నపాటి ట్విస్ట్ ఇస్తూ ఊహించని విధంగా సినిమాకు శుభం కార్డు పడుతుంది. కమల్ హాసన్, సిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సన్నివేశాలతో ఒకే అన్నట్టుగా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు బాగానే వర్కవుట్ అయినా.. మరికొన్ని సీన్లు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ఫెయిలయ్యాయ నే భావన ప్రేక్షకుల్లో కలుగుతుంది. విజువల్స్ క్లీన్‌గా ఉన్నప్పటికీ.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇంకా గట్టిగా ఇచ్చి ఉంటే బాగుంటుందని మూవీ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. కమల్ హాసన్ స్టన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ ఆర్మీ షోలా సెకండాఫ్ సాగుతుంది. ఎప్పటిలాగే మరో బలమైన సామాజిక సందేశాన్ని అందించే ప్రయత్నం చేశాడు శంకర్. కానీ ఈసారి మాత్రం ఎగ్జిక్యూషన్‌లో కొంత వెనకబడ్డాడనే టాక్ వస్తోంది. చివరి 30 నిమిషాల్లో వచ్చే సన్నివేశాలు మాత్రం కళ్లార్పకుండా చూసేలా గూస్‌బంప్స్ తెప్పించే సన్నివేశాలతో సాగుతుంది. శంకర్‌కు పర్‌ఫెక్ట్ కమ్ బ్యాక్ ఇది అని అంటున్నారు నెటిజన్లు.

# మూడో వారంలోకి ఎంట్రీ ఇచ్చిన కల్కి

### వచ్చే నెలలోనే ఓటిటిలోకి అంటూ వార్తలు



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. సినిమా రిలీజై రెండు వారాలు పూర్తిచేసుకొని మూడో వారంలోకి అడుగుపెట్టింది. ముఖ్యంగా హాలివుడ్ స్థాయిలో ఉన్న ఈ చిత్రంలోని ప్రతి సన్నివేశాన్ని చూసి ప్రేక్షకులు మైమరిచిపోతున్నారు. ఈ సినిమాలో ప్రత్యేకంగా ఉన్న బుజ్జి కారు చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకు ఆకట్టుకుంటుంది. ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుంది. సినిమా కలెక్షన్ల పరంగా దూసుకుపోతుంది. ఈ చిత్రం విడుదలై మూడు వారాలు పూర్తి చేసుకుంది. అయితే ఇప్పుడు 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయాలనుకుంటున్నారని తెలిసింది. ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని చాలా మంది ప్రభాస్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదు. ఓటీటీలో మొదటగా ఈ సినిమాను హిందీ భాషలో విడుదల చేసి.. ఆ తరువాత తెలుగుతో పాటు ఇతర భాషల్లో అమోజాన్ ప్రైమ్ ద్వారా ఆగష్టు 15న రిలీజ్ అవుతున్నట్లు సమాచారం.

# సౌత్ ఫిలింఫేర్ అవార్డుల ప్రకటన

### ఆర్‌ఆర్‌ఆర్ , సీతారామం చిత్రాలకు అవార్డుల పంట




హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)
2023 సంవత్సరానికి సౌత్ ఫిలింఫేర్ అవార్డులను ప్రకటించారు. వీటిలో ఆర్‌ఆర్‌ఆర్ , సీతారామం చిత్రాలు సత్తా చాటి ఎక్కువ అవార్డులను దక్కించుకున్నాయి. విరాటపర్వం రెండు అవార్డులను కైవసం చేసుకుంది. ముఖ్యంగా సాయి పల్లవి తమిళంలో ఉత్తమ నటిగా, తెలుగులో క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటిగా రెండు భాషల్లో అవార్డులు దక్కించుకోవడం విశేషం. అంతేగాక సౌత్ ఇండియాలో తక్కువ కాలంలో ఆరుసార్లు ఫిలింఫేర్ అవార్డు దక్కించుకున్న కథానాయికగా రికార్డు సృష్టించింది. ఇంతకు ముందు నాలుగుసార్లు, ఇప్పుడు రెండు అవార్డులతో కలుపుకుని మొత్తంగా 6 అవార్డులు రాగా ఇందులో 4 అవార్డులు తెలుగు చిత్రాలకే రావడం గమనార్హం. రామ్ చరణ్ కు 4వ సారి అవార్డు దక్కింది. ఇప్పటికే 17 ఫిలింఫేర్ అవార్డులతో దేశంలోనే టాప్ ప్లేస్‌లో ఉన్న కమల్ హసన్ ఖాతాలో 18వ సారి అవార్డు వచ్చి చేరింది. అదేవిధంగా తమిళంలో ధనుష్ నటించిన తిరు సినిమా అధికంగా అవార్డులు గెలుచుకోవడం విశేషం. తెలుగులో ఉత్తమ చిత్రం (ఆర్‌ఆర్‌ఆర్)..ఉత్తమ దర్శకుడు రాజమౌళి (ఆర్‌ఆర్‌ఆర్)..ఉత్తమ నటులు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ (ఆర్‌ఆర్‌ఆర్)..ఉత్తమ నటి మృణాల్ ఠాకూర్ (సీతారామం)..ఉత్తమ సంగీత దర్శకుడు కీరవాణి (ఆర్‌ఆర్‌ఆర్)..ఉత్తమ గేయ రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రి (సీతారామం) ఉత్తమ గాయకుడు కాల భైరవ (ఆర్‌ఆర్‌ఆర్ ,కొమరం భీముడో)..ఉత్తమ గాయని (ఫిమేల్) చిన్మయి శ్రీపాద (సీతారామం)..ఉత్తమ చిత్రం (క్రిటిక్స్) సీతారామం..ఉత్తమ నటుడు (క్రిటిక్స్) దుల్కర్ సల్మాన్ (సీతారామం)ఉత్తమ నటి (క్రిటిక్స్) సాయి పల్లవి ( విరాట పర్వం)..ఉత్తమ సహాయ నటుడు రానా (భీమ్లా నాయక్)ఉత్తమ సహాయ నటి నందితా దాస్ (విరాట పర్వం)..ఉత్తమ సినిమాటోగ్రఫీ సెంథిల్, రవి వర్మన్ఉత్తమ ప్రొడక్షన్ డిజౌన్ సాబు సిరిల్ (ఆర్‌ఆర్‌ఆర్)..ఉత్తమ నఅత్య దర్శకుడు ప్రేమ్ రక్షిత్ (ఆర్‌ఆర్‌ఆర్)



# కొత్తగూడ ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి సీతక్క

- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం,అధికారులు,అంకితభావంతో పని చేయాలి.
- ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, అంతర్గత రోడ్లు, అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి
- యువత గంజాయి, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) లకు బానిసలు కాకుండా ప్రచారం నిర్వహించి, చర్యలు తీసుకోవాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

మెట్రో ఉదయం :- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో శుక్రవారం రోజు ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐటిడిఏ) ఏటూరు నాగారం చిత్రా మిశ్రా, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, జిల్లా అటవీ అధికారి బత్తుల విశాల్, సంబంధిత జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లాలోని రెండు మండలాలు గంగారం, కొత్తగూడ లాల ప్రజల సౌకర్యార్థం ప్రతీ (15) రోజులకు ఒకసారి వారికోసం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాలని, నిర్ణయించామని, జిల్లాలో నూతన అధికారులు వచ్చిన తర్వాత మొదటిసారిగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, మంత్రి తెలిపారు,

ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారులు ఇక్కడి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే వారికి సహాయం అందించాలని ఆమె అన్నారు, ఏజెన్సీ గ్రామాల్లో సానిటేషన్, వైద్య ఆరోగ్యశాఖ, విద్య ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి,ఫలాలనువారికి,అందించాలని, వారి యొక్క జీవన ప్రమాణాలను పెంచాలని, ప్రజల రక్షణ, ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు,అనంతరం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్య వ్యవసాయం, హార్టికల్చర్, పామ్ ఆయిల్, అటవీ, మిషన్ భగీరథ, శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేపించాలన్నారు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,గంజాయి పండించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాలు డ్రగ్స్ యువతపై దృష్టి మరలకుండా చర్యలు తీసుకోవాలని వాటి నివారణకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు,

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు, ఈకార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు,గంగారం, కొత్తగూడ జడ్పిటిసిలు పుష్పలత, రమ జెడ్పి సీఈవో నర్మద, డిపిఓ హరిప్రసాద్, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు చెక్కులను అందించిన ఎమ్మెల్యే తలసాని ఎం.పీ అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ కోట నీలిమ



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం పరిసరాలలో శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మహంకాళి ఆలయం వద్ద చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 21 వ తేదీన జరిగే. సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై జిహెచ్ఎంసి, దేవాదాయ, వాటర్ వర్క్స్, ఎలెక్ట్రికల్, హెల్త్, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, అగ్నిమాపకం తదితర శాఖలకు చెందిన అధికారులతో కలిసి సమీక్షిస్తారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి ప్రతి ఏటా వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ సంవత్సరం కూడా అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇస్తారు.

## 256 దేవాలయాలకు 1.69 కోట్ల పంపిణీ

తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే బోనాల ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయ ఆవరణలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 256 దేవాలయ కమిటీల సభ్యులకు 1.69 కోట్ల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా రెడ్డి, కార్పొరేటర్ లు టి.మహేశ్వరి, దీపిక, కాంగ్రెస్ ఇంచార్జి కోట నీలిమ, మాజీ కార్పొరేటర్ కిరణ్మయి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# కేదారేశ్వరుని చిత్రపటాన్ని మంత్రి కోమటిరెడ్డి కి అందజేత..



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని శుక్రవారం ఆయన నివాసం లో చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరబోయిన కృష్ణయ్య,అకుమంచమ్మ ల కుమారుడు శ్రీకాంత్ యాదవ్ కేదరనారీశ్వరుని చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్టా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ మధుసూదనచారి





హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

శాయంపేట మండలంలోని వివిధ కారణాలతో మరణించిన బాధిత కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదన చారి శుక్రవారం పరామర్శించారు. కాట్రపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న గిద్దె మారి రాజు ను సంఘాల థామస్ ను పరామర్శించారు. బొమ్మ కంటి శాంతి కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. పిట్టల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. సాధన పల్లి గ్రామంలో ముత్యం రాజును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. రాజు పల్లి గ్రామంలో మాదారపు మలహలరావు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వీరందరికీ పార్టీ పరంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుర్రం రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, ఉద్యమకారుడు పొడిచెట్టి గణేష్ ,బుర్ర విజయ్, ఆదేపు ప్రభాకర్ ,బేరుగు రాకేష్ ,కాట్రపల్లి మాజీ ఉపసర్పంచ్ అజ్మీర జోయ్, ఒంటేరు జనార్ధన్, గౌస్, గజ్జెల రాజు, సుదర్శన్ తదితరులు ఎమ్మెల్సీ వెంట ఉన్నారు.

# పలు పార్టీలు అగ్రకుల ఆధిపత్యంలో నడుస్తున్నాయి..

**బిఎస్పి కన్నతల్లి వంటిది...వీడి తప్పు చేశాం**

**సొంత గూటికి చేరిన సుక్క దయానంద్ కీలక వ్యాక్యలు..**



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

బహుజన సమాజ్ పార్టీని ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మైనార్టీప్రజల కొరకు మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం నిర్మాణం చేశారని ఇలాంటి పార్టీని వదిలి గతంలో పొరపాటు చేశామని సుక్క దయానంద్ పేర్కొన్నారు.గతంలో బిఎస్పిని వీడి బిఆర్ఎస్ లో చేరిన మేడిపల్లి మండల పీర్జాదిగూడ కార్పోరేషన్ నాయకులు సుక్క దయానంద్ శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సమక్షంలో బిఎస్పీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ నా సొంత ఇంటికి వచ్చినట్టుగా భావిస్తున్నాను అన్నారు.వివిధ పార్టీలలో దొరల పెత్తనం,కులమతాలు,బ్రాహ్మణిజం కనుసైగల్లో నడుస్తున్నాయని తెలుసుకొని వెంటనే ఆ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నా సొంత పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ లో రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ఈసీ నెంబర్ బానోత్ రవీందర్ నాయక్, శీలం అనితరెడ్డి ఆధ్వర్యంలో బీఎస్పీ కండువా కప్పుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు.నా మిత్రులు బోట్ల విజయ్ కుమార్, గ్యార గోవర్ధన్,పార్టీల చేరడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపినారు.

# రేషన్ దుకాణములను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

నల్లగొండ జిల్లా పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ స్టాప్ చిట్యాల పట్టణం , గ్రామాలలో శుక్రవారం వివిధ ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా రేషన్ దుకాణం దారులు రేషన్ బియ్యం కొన్నట్లయితే వారి యొక్క లైసెన్స్ ఆథరైజేషన్ రద్దు చేపడుతుందని వారి పైన క్రిమినల్ కేసులు తీసుకుంటామని ఆదేశించారు . అదేవిధంగా కార్డుదారులు బియ్యం అమ్ముకున్నచో వారి యొక్క కార్డుని తొలగించడం జరుగుతుందని అన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసిన యువ నాయకుడు మర్రి పురువర రెడ్డి



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

శుక్రవారం శంషాబాద్ లోని మల్లికార్జున కన్వెన్షన్ హాలు లో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ని సనత్ నగర్ నియోజకవర్గం నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గోన్న మర్రి పురురవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కేంద్ర సహాయక హెూం శాఖ మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురువర రెడ్డి మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గం మత్తు పదార్థాలతో అలవాటైన యువత అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టగా పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించి నియోజకవర్గంలో పర్యటించాలని, పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న యువతకు ప్రాధాన్యతనిస్తూ పదవులను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సహా అనుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ త్వరలోనే సమయాన్ని కేటాయిస్తామని అన్నట్లు తెలిపారు.

# రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి...



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన నాగరిగారి ప్రీతం నూతనంగా నియమితులైన సందర్భంగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మోత్కూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం కవితలక్ష్మి నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 14న త్యాగరాయ గానసభలో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక...



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో శీఘ్రమేవ కళ్యాణమస్తు వివాహ పరిచయ వేదిక కార్యక్రమం జులై 14న హైద్రాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్లో నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు పాల్గొంటారు.వివరాలకు పాలకుర్తి శేషగిరిరావు,ఎస్వి శర్మ ఫోన్ నెం 92900 14132 ను సంప్రదించగలరు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న ఉపాధ్యాయులు ఆకుల నర్సింలు...

- అధికారులు మాభూమి మాకు ఇప్పించండని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నారం గంగవ్వ, అన్నారం వెంకట్ గౌడ్
- అమ్మిన దాని కంటే అదనంగా 26 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆకుల నర్సింలు కుమారుడు ఆకుల వినీత్





హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

భవానిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆకుల నర్సింలు తన కుమారుడు ఆకుల వినీత్ పేరుపైన 2ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని సింగరాయపల్లి గ్రామానికి చెందిన అన్నారం గంగావ్వ అతని కొడుకు అన్నారం వెంకట్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నారం గంగవ్వ , మాట్లాడుతూ సర్వే నంబర్ 26/3%దీ% లో 1 ఎకరం 20 గుంటల భూమి ఉండేదని మా బావ కొడుకులు సర్వేనెంబర్ 26/3%ూ%/1లో 20 గుంటల భూమిని , మా బావ కొడుకు నేను కలిపి ఆకుల నర్సింలు మాట్లాడుకొని అతని కొడుకు 1 ఎకరం 04 గుంటల భూమి పేరుపైన చేయించుకున్నాడని,అట్టి భూమికి సంబంధించిన వ్రాసుకున్న జిరాక్స్ పేపర్లు కూడా ఇవ్వలేదని, మేము అమ్మిన దానికంటే అదనంగా 26 గుంటల భూమిని అతని కొడుకు పేరు పైన చేయించుకున్నాడని అన్నారు. అదనంగా చేయించుకున్న 26 గుంటల భూమిని తీసుకున్నప్పుడు మాకు ఎలాంటి పేపర్ రాసుకున్నది ఇవ్వలేదు దీనిపైన ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పైన నిన్న పాఠశాలకు వెళ్లి అడిగినందుకు కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము అమ్మిన దానికంటే అదనంగా 26 గుంటల భూమిని తన కుమారుడి పేరు పైన రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని దయచేసి ఇట్టి విషయం మాచారెడ్డి పోలీసులు అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.

# మైనారిటీ అభ్యర్థులకు గ్రూపు-1లో ఉచిత శిక్షణ -మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)



గ్రూప్ - 1 ప్రిలిమ్స్ లో క్వాలిపై అయిన మైనారిటీ అభ్యర్థులకు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ వారు హైద్రాబాద్ లోని మైనారిటీ స్టడీ సర్కిల్ నందు అందిస్తున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ఈనెల 22 నుండి 70 రోజుల పాటు అందిస్తారన్నారు. ఆసక్తి కలవారు ప్రిలిమ్స్ హాల్ టిక్కెట్ , ఆధార్ కార్డ్, విద్యార్హత ధృవీకరణ పత్రాలతో ఈ నెల 19 లోపు తమ, తమ జిల్లాలో గల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో కాని లేదా హైద్రాబాద్ స్టడీ సర్కిల్ కార్యాలయంలో కాని నేరుగా అందించాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని ముస్లీంలు , క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, మరియు పార్సీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు 8520860785, 040-23236112 అనే నంబర్లలో సంప్రదించాలన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

ఖానాపూర్ పట్టణంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం దీనికి ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ హాజరు కావడం జరిగింది , వన మహోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ రాజురా సత్యం ,మరియు కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి పాల్గొనడం జరిగింది, మొక్కను నాటితే అది మనిషికి జీవం ఇస్తుందని, దీని వలన మంచి జరుగుతదని తెలియజేయడం వలన మంచి మాట అందిచారు.

# 4వ తరగతి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వివక్ష







- 4వ తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రీ వెంకటేశ్వర్లు
- ఘనంగా నగరపాలక సంస్థ 4వ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ
- 4వ తరగతి ఉద్యోగులకు ఉచిత క్వోర్టర్స్ ఇవ్వాలి

హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతుందని 4వ తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రీ వెంకటేశ్వర్లు మండిపడ్డారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 4వ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ ఖమ్మం టీ.ఎన్.జి.ఓ.ఎస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపాలిటీ నుండి టీ.ఎన్.జి.ఓ.ఎస్ ఫంక్షన్ హాల్ వరకు ప్రదర్శనగా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం టీ.ఎన్.జి.ఓ.ఎస్ జిల్లా నాయకులు బుల్లెట్ శ్రీను జండా ఆవిష్కరణ సభ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నగర పాలక సంస్థ 4వ తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి మల్లెపాక బంగారి సభ నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో నాలుగో తరగతి ఉద్యోగులుగా ఉన్న అనేకమంది చాలీ,చాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్నారని, ప్రభుత్వాలు, పాలకులు మారిన నిబద్ధతతో పని చేస్తున్న ఉద్యోగుల జీవితాలలో వెలుగులు రావటంలేదన్నారు. తమకు అప్పగించిన పారిశుద్ధ్య పనులను, బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నామని, పాలకులు తమ నాలుగో తరగతి ఉద్యోగుల పట్ల వివక్షత చూపుతున్నారని తక్షణమే వివక్షత మాని, పర్మినెంట్ ఉద్యోగస్తులకు రావలసిన న్యాయమైన సమస్య లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు .సుదీర్ఘకాలంగా నగరపాలక సంస్థలో పనిచేస్తున్న తమకు ఉచితంగా క్వార్టర్స్ మంజురు చేయాలని , విద్యార్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని మహాసభలో తీర్మానం చేశారు. గత 50 సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీ క్వోర్టర్స్ ని పర్మినెంట్ ఉద్యోగులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానం చేశారు. అదేవిధంగా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు.

## నగరపాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నూతన కమిటి ఎన్నిక

క్లాస్ ఫోర్త్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా సూరేపల్లి శ్రీనివాస్,గౌరవ సలహాదారుడుగా కే.మల్లయ్య నగర అధ్యక్షులుగా బుర్రి వెంకటేశ్వర్లు,కార్యదర్శిగా మల్లెపాక బంగారి ,కోశాధికారిగా కుక్కల చంద్రశేఖర్,ఉపాధ్యక్షులుగా బచ్చలకూరి సైదులు ,దేవరకొండ రమేష్ ,మహిళా అధ్యక్షులుగా సిహెచ్ గోపమ్మ, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సూర్యం బాబు, కడియాల వీరాస్వామి, పాతకోటి రవి కుమార్, గుంతేంటి వెంకటేష్, మాధవి, సక్కు బాయి తదితరులను నాయకులు ఎన్నుకున్నారు.

# జి.హెచ్.ఎం.సి చేపట్టిన ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ







హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

సితఫలమండి ప్రభుత్వ పాఠశాలలో జి.హెచ్.ఎం.సి చేపట్టిన ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంకులు, సంప్‌లు, పూల కుండీలు, రిఫ్రిజిరేటర్లు తో పాటు దోమల వృద్ధికి దారితీసే ఇంటిలోని అన్ని ప్రదేశాలు వంటి నీటి నిల్వ కంటైనర్‌లను వారానికోసారి శుభ్రపరచలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారానికి ఒకరోజు ఇంటి పరిసర ప్రాంతాలు ఇంటిని శుభ్రపరిచే విధంగా ఒకరోజు సమయం కేటాయించాలని విద్యార్థులకు ఆమె సూచించారు.

ప్రతి శుక్రవారం పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన నివారణ చర్యల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం పై సహకరించిన పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజి ఏ.ఈ సునీత,శ్రీనివాస్, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను పట్టించుకోని వైనం



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో సీసీ రోడ్లు పోసే క్రమంలో, ఇంతకుముందు 15 %డ% 16 వార్డులలో ఇంటికి కొద్ది స్థలం మిగిలి ఉన్న ఇంటిలో ఉంచి దిగి ఎక్కడానికి ఇబ్బందిగా ఉన్న క్రమంలో మిగతా 15 16 వార్డులలో ప్రజల సమస్యను గుర్తించి రోడ్డు పోశారు, ప్రస్తుతం ఈ రోడ్డు పోసే క్రమంలో కొద్దిగా ఎక్కడ దిగడం ఇబ్బందిగా ఉంది అని ప్రజలు చెప్పుకున్న మీ ఓటుతో నాకు పని లేదు అని చెప్పారు. గెలిచే అంతవరకే పార్టీల మధ్య విభేదాలు, గెలిచాక ప్రజల సమస్యను తీర్చిన వాడే నాయకుడు, అన్నీ మీ వార్డులే ప్రక్కకే ఉన్న గల్లీలో ఒక తీరుగా పోసి, మీ వార్డులో ఉన్న గల్లీలో ఇంతే పోస్తాము అని చెప్పడం , ఇవన్నీ గుర్తించి సమస్యను తీర్చగలరు అన్నట్టు అవార్డు ప్రజలు చెప్పుకోవడం జరిగింది. పెద్దలందరూ సమస్యలు గమనించి ఎలక్షన్లు వచ్చినప్పుడే ఓటర్లు కాకుండా ఐదు సంవత్సరాలు ప్రజలు మనవాళ్లే గుర్తించండి.

# కామ్రేడ్ గుండా వెంకట్రాములు సేవ లు సిపిఐ పార్టీ ఎప్పటికీ మరువ లేరు..



కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు,

హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

తొర్రూర్ మండలం లోని అమ్మాపురము గ్రామ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ గుండా వెంకట్రాములు అకాల మరణం,సిపిఐ గ్రామ శాఖ కు తీరని,లోటు.వెంకట్రాములు తన జీవిత కాలం కమ్యూనిస్ట్ పార్టీ కి,కార్య కర్తల కు అండ గా నిల బడి,మనో ధైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి. కామ్రేడ్ వెంకట్రాములు మరణం తో సిపిఐ గ్రామ శాఖ ఒక మంచి వ్యక్తి ని,ఒక నిబద్ధత గల వ్యక్తి ని,కోల్పోటం జరిగింది తెలియ చేశారు.జి వెంకట్రాములు ఎర్ర జెండా నీడ లో తన జీవితాంతం కార్యక్రమాల ను నిర్వహించి,ఈ రోజు చని పోవడం దురదృష్టకరం. ఈ రోజు సిపిఐ గ్రామ శాఖ నాయకులు వారి ఇంటి కి వెళ్లి జి వెంకట్రాములు పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి,పూల మాల లు వేసి ఘన నివాళ లు అర్పించడం జరిగింది.కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు యాదగిరి,మాజీ సర్పంచ్ లు గూడెల్లి.ఐలయ్య,మామిండ్ల పల్లి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్,డిహెచ్ పిఎస్ నాయకులు గూడేల్లి ఎల్లయ్య,మాజీ వార్డు సభ్యులు పి సోమయ్య,నకిరెడ్డి సమ్మిరెడ్డి,పార్టీ సభ్యులు పబ్బోజు.యాకాంతచారి, జనగం.శ్రీనివాస్,పంజాల.పాపయ్య,పబ్బోజు.బ్రహ్మచారి,కొలిపాక.యాకయ్య,యాసారపు.చెన్నమల్లు,తదితరులు పాల్గొని జి.వెంకట్రాములు మరణం పట్ల తమ తీవ్ర సంతాపాన్ని వెలబుచుతూ,కుటుంబాని కి ప్రగాఢ సానుభూతి ని తెలియ జేశారు.జి వెంకట్రాములు ఆశయాలు కొన సాగిస్తామని ఈ సందర్భం లో తెలియ జేశారు.

# బోనాల ఉత్సవాల కమిటీ సభ్యులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ మారేడుపల్లి నెహ్రూ నగర్ ప్రాంగణంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో ఉన్న 218 ఆలయాల నిర్వాహకులకు చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా చేతుల మీదుగా బోనాల ఉత్సవాల చెక్కులు అందించడం తో పాటు మీ అందరిని ఇక్కడ కలవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు,బోనాలు జరుపుకుంటున్న సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు జరుపుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు,బోనాలు ఉత్సవాలు జరుపుకుంటున్న కంటోన్మెంట్ ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకునే విధంగా అన్ని శాఖలతో అధికారులతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆండాలు, సీనియర్ నాయకుడు బద్రీనాథ్ యాదవ్ ,ముప్పిడి మధుకర్, సరిత,ధనలక్ష్మి,రేపల్లె వెంకటేశ్వర్లు,మారేడుపల్లి డిప్యూటీ తాసిల్దార్ శివకుమార్,తిరుమలగిరి తాసిల్దార్ అశోక్ కుమార్,కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ లో ఘనంగా గోనె శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ జన్మదిన వేడుకలు మిత్రులు, అనుచరుల మధ్య ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు, పేద, మధ్య తరగతి ప్రజలుభారీ సంఖ్యలో పాల్గొని పరీక్షలు చేయించు కున్నారు. వైద్యులు వారికి కావాల్సిన పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని అనంతరం నిర్వహించిన అన్న దాన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేశారని అన్నారు. డివిజన్ లోని ప్రజలు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు చూపించిన అభిమానం మరువలేనిది అని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, భరత్ రెడ్డి, కావాలి నర్సింహ్మా, కృష్ణ, బొమ్మ రమేష్, పైడిపాల సాయిలు నిర్వాహకులు కొట్టం ఉపేందర్ రెడ్డి, దప్పు దత్తసాయి, రామరాజు, వెంకటేష్ యాదవ్, రాచకొండ శివకుమార్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, నాంపల్లి అశోక్, ఓం యూత్, భగత్ సింగ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మేదిని కళాక్షేత్రం తెలంగాణ బోనాల పండుగ





హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

మేదిని కళాక్షేత్రం జగిత్యాల వారి ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల పండుగలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలంగాణలో కలలు కళాకారులను ప్రోత్సహించేందుకు మేము ఎప్పుడు ముందుంటామని అన్నారు. నేటి సమాజంలో సంగీత నాటక రంగాలకు అంతరించిపోతున్నాయని ఇలాంటి నృత్య కళాక్షేత్రాలను తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించి పంపించాలని అన్నారు. యువత పెడదారి పట్టకుండా కలల పట్ల మక్కువ ఉండేలాగా చూడాలని తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే పిల్లలు ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మాత్రమే పిల్లలు ఉన్నతవంతులుగా తీర్చిదిద్దగలుగుతారని అన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం గురువుల సహకారంతో పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతి ఒక్క నృత్య కళాకారునిలకు ప్రత్యేక అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో మేదిని కళాక్షేత్రం నాత్యాచార్యులు బొమ్మిడి నరేష్ కుమార్ ,నాట్య విజ్ఞాన్ నాట్యగురువులు మేదిని భుజంగ రావు ,డాన్స్ మాస్టర్ రాజేష్, సతీష్ మల్యాల , నృత్య విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

## రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి...



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కి చెందిన నాగరిగారి ప్రీతం నూతనంగా నియమితులైన సందర్భంగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మోత్కూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ గుర్రం కవితలక్ష్మి నరసింహరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యనందించాలనే ఆశయం మహా గొప్పది...

**ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి..**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

నల్గొండ జిల్లా నకిరేకల్ లో వాసవి కళాశాల భవనంలో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ఏర్పాటు చేసిన విజ్ఞాన విద్యా మందిర్ (వివిఎం) ఏయిడెడ్ పాఠశాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు మంచి విద్యను అందిచాలని ఈ నిర్ణయం తీసుకున్న వేముల వీరేశంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు.ఎమ్మెల్యే కాగానే తన కుటుంబం తాను అభివృద్ధి కావాలని చూసే రోజుల్లో నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వేముల వీరేశం పనిచేస్తూ పేద విద్యార్థులకు విద్యను అందిచాలని ఈ పాటశాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు.వేముల వీరేశంను అందరు ఎమ్మెల్యేలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఎన్నో పాఠశాలలను మూసివేస్తే ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలలను ప్రారంభిచడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్





హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ ఆదర్శ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సదాశివనగర్ మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ఆరోగ్య సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రెండు మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భానుమతి వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు

## గెలుపొందిన క్రీడాకారులతో జిల్లా గిరిజన క్రీడల అధికారి, కేకే స్విమ్మింగ్ అకాడమీ ఈత శిక్షకులు



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

ఉత్సాహంగా ఈత ఎంపిక పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలోని ఈత కొలనులో స్థానికంగా నిర్వ హించిన జిల్లాస్థాయి ఈత ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన క్రీడల అధికారి కె.పార్థసారథి హాజర య్యారు. జెండా ఊపి ఎంపిక పోటీలు ప్రారంభించారు. గెలుపొందిన విజేతలకు పతకాలు అందజేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13, 14 తేదీల్లో సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలోని ఈత కొలనులో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. కేకే స్విమ్మింగ్ అకాడమీ ఈత శిక్షకులు కొమ్ము కృష్ణ, చంద్రకాంత్ తెలిపారు.

## మ్యాక్స్ పికో , మహేంద్ర బండి గురించి సమావేశంలో కస్టమర్ లకు వివరించారు..



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

నిర్మల్ జిల్లా కేంద్రంలో మంజులాపూర్ మహేంద్ర షోరూం లో మహేంద్ర కంపెనీ గురించి సమావేశంలో మహేంద్ర కంపెనీ మేనేజర్ మాట్లాడడం జరిగింది ఏర్పాటు చేయడం, మహేంద్ర కంపెనీ 25 సంవత్సర పూర్తయిన, సందర్భంగా కస్టమర్ సోదరుల కు శుభాకాంక్షలు తెలుపుతు, కస్టమర్ సోదరులను పిలిపించి మ్యాక్స్ పికో బండి గురించి సమావేశంలో మాట్లడుతు,25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహేంద్ర కంపెనీ అయింది సందర్భంగా రాథోడ్ రోహిదాస్ నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



హైదరాబాద్,జూలై 12 అక్షరం న్యూస్)

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోమవార్ పేట్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. బాధితురాలు శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం. ఇంటికి తాళం వేసి,గురువారం స్థానిక, బంగల్ పేట్ కాలనీలో నీ బందువుల ఇంటికి శు భకార్యానికి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి ప్రధాన ద్వారం తాళం పగిలి ఉండడం గమనించారు. ఇంట్లో ఉన్న పది వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపారు.

## కమలమ్మ చేసిన సేవలు మరువలేనివి



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

కార్యాలయ సహాయకురాలుగా కమలమ్మ చేసిన సేవలు మరువలేనివని జిల్లా పౌరసంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్ అన్నారు. జూన్ 30, 2024న పదవీవిరమణ పొందిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన కార్యాలయంలో కమలమ్మకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువ, పూలమాల, మెమొంటో లను బహుకరించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కమలమ్మ విధినిర్వహణలో సమాచార శాఖ ఉన్నతాధికారుల మన్ననలు పొందారని అన్నారు. పదవీవిరమణ శుభాకాంక్షలు తెలుపుతూ శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సందీప్, నరేష్, పుష్ప, జయలలిత, జిల్లా పంచాయితీ కార్యాలయ సిబ్బంది శోభారాణి, ప్రసన్న, కిరణ్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



హైదరాబాద్,జూలై12 అక్షరం న్యూస్)

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పెండ్యాల మారమ్మ గురువారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి శీను, రాచకొండ రమేష్ బాబు,దూసరి వెంకటేష్ గౌడ్, ఉప్పల వెంకటేష్, ఉప్పల నాగరాజు, బల్గురి శివ, ఎండి మూసా ఖాన్ , అబ్బు, అందె నరేష్, ఏదుల్ల వెంకట్ రెడ్డి, బాకారం గణేష్ సాగర్, బాకార%శీ% శీను, వాజిద్, సింగం కృష్ణ, కొన్రెడ్డి చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు

# కారు దిగి హస్తం గూటికి చేరిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 12/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ బీఆర్ ఎస్ పార్టీని వీడారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పుకార్లు షికార్లు చేసినప్పటికీ అంతగా ప్రకాష్‌గౌడ్ ఎక్కడ స్పందించలేదు. అనూహ్యంగా గురువారం ప్రకటించి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ ఎస్ పార్టీకి షాక్ ఇచ్చినట్లు అయ్యింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో సీఎంను కలిశారు. సీఎం పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో పాటు ఆయన అనుచరులు సైతం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజేంద్రనగర్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తామని వెల్లడించారు. కాగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ టిడిపి పార్టీలో గెలిచి అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పుడు బీఆర్ ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్‌లో చేరడంతో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారుతారు అంటూ స్థానికంగా ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

# సారూ.. తల్లాడ మండలం పై దృష్టి సారించండి

**- చెత్త, మురికినీరును తొలగించకపోవడంతో వ్యాధులు బారిన పడుతున్న ప్రజలు..**
**- మారని తల్లాడ మండల అధికారుల తీరు..**
**- వేడుకుంటున్న తల్లాడ పట్టణ ప్రజలు..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్):** తల్లాడ పట్టణంలో కుప్పల తెప్పలుగా ఉన్న చెత్తను, మురికి నీరు సంబంధిత అధికారులు తొలగించకపోవడంతో ప్రజలు వ్యాధులు బారిన పడుతున్నారు. గత రెండు, మూడు రోజులుగా పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ తల్లాడ మండల అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు. భారీగా వర్షాలు కురుస్తుండటంతో మురికి నీరు రోడ్లపై నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. వీటికి తోడు సైడు కాలువల పక్కన పిచ్చి మొక్కలు భారీగా ఉండటంతో దోమల వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ కూడా చల్లకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. భయంకరమైన డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు సోకుతున్నప్పటికీ అధికారుల్లో మాత్రం చీమకుట్టినట్లుగా కూడా చలనం లేదు. గతంలో డెంగ్యూ జ్వరంతో అనేకమంది చిన్న వయసులోనే మృత్యువాత పడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. వీటితోపాటు ప్రజలు గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారుల దగ్గరకు వెళ్లి విన్నవిస్తుంటే ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదని సాకుతో పనులను ఆటకెక్కిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ తల్లాడ మండల అధికారుల్లో మాత్రం తీరు మారటం లేదు. కనీసం చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించటం లేదని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. తల్లాడ మండలం పై జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రులు దృష్టి పెట్టి సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకొని, మండల సమస్యలను పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# నా భూమికి అన్ని ఆధారాలు ఉన్నాయి..





**- పోలీసులకు, తహసిల్దార్ కు సంబంధిత పత్రాలు అందజేశాం..**
**- రైతు కొమ్మినేని వెంకటనారాయణ..**



**ఖమ్మం/తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం బిల్లుపాడు రెవెన్యూలో సర్వేనెంబర్ 406/2 లో నాకు 1ఎకరం 10 కుంటల భూమి నా పేరు మీద రిజిస్ట్రేషన్ అయి పాస్ బుక్ రావడం జరిగిందని తల్లాడ మండలం కాలకొడిమా గ్రామానికి చెందిన రైతు కొమ్మినేని వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం కొమ్మినేని వెంకటనారాయణ తల్లాడ లో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవి కుమార్ కీ తన భూమికి సంబంధించిన పాస్ పుస్తకం జిరాక్స్ సంబంధిత పత్రాలను అందజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం బయట జరిగిన విలేకరుల సమావేశంలో రైతు కొమ్మినేని వెంకటనారాయణ మాట్లాడుతూ పొలం రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత సంబంధిత పత్రాలతో మేము పాస్ పుస్తకం చేయించుకోవడం జరిగింది. తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన పాస్ పుస్తకం కూడా నా పేరు మీదే వచ్చింది దానికి సంబంధించిన పాస్ పుస్తకం నెంబరు టి26170050993 పాస్ పుస్తకం నెంబర్ అని అన్నారు. కావాలనే తనమీద బెదిరింపులకు పాల్పడే విధంగా భయపెట్టాలని ప్రయత్నాలు చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నాడని, దానికి సంబంధించి పోలీసులు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు, 2004వ సంవత్సరంలో భూమిని కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటికే 20 సంవత్సరాలుగా భూమి నా ఆధీనంలోనే ఉంది పొజిషన్ లో ఉన్నానని, రైతుబంధు పడుతుంది అన్ని అన్నారు.పూర్తి ఆధారాలున్న భూమి నాదే అంటూ బెదిరింపులు పాల్పడటంతో పాటు భార్యతో మందు తాగించే విధంగా ప్రేరేపిచ్చిన ఇంజం కృష్ణార్జునరావు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నాడు. న్యాయస్థానం పరిధిలో ల్యాండ్ కు సంబంధించిన విషయం ఉందని న్యాయస్థానం మీద మాకు అపూర్వమైన గౌరవం ఉందని న్యాయ వ్యవస్థ మీద గౌరవం ఉండబట్టే న్యాయపోరాటం చేశామని న్యాయం మా పక్కన ఉన్నదని తెలిపారు .అధికారులకు సంబంధించిన భూమికి డాక్యుమెంట్లను చూపించడం జరిగిందని అన్నారు. అందరూ ఈ విధంగా పొలాలు అమ్మి మరల మాకే పొలాలు అంటే కోన్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తే రేపు భూములు ఉన్న రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుంది ఒకసారి ఆలోచించండి .వాస్తవాలను పరిగణలోకి తీసుకోండి ఏ విధమైన ఆధారాలు లేకుండానే తమపై ఆరోపణ చేస్తున్నాడని పోలీస్ స్టేషన్ కి ,రెవెన్యూ అధికారులకు ఎందుకు ఆధారాలు చూపెట్టలేదని వెంకట్ నారాయణ ప్రశ్నించారు.అధికారులకు పూర్తిగా విచారణ జరిపి నిజలను

# ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి ఆర్యవైశ్య మహిళ సంఘం శుభాకాంక్షలు

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ మొట్టమొదటి మహిళా ఏఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శేషాద్రిని రెడ్డిని శుక్రవారం రోజున వాసవి అభ్యుదయ సంఘం మరియు జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం తరుపున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి. ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తనకు శుభాకాంక్షలు తెలిపిన వాసవి అభ్యుదయ సంఘం మరియు ఆర్య వైశ్య మహిళ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళ సాధికారత దిశగా అడుగులు వేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సంక్షేమం కోసం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మహిళలు సామాజికంగా, రాజకీయ పరంగా చైతన్య వంతులు కావాలని తెలిపారు. ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.దఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం. ప్రధాన కార్యదర్శి మంచాల సౌజన్య, మరియు వాసవి అభ్యుదయ సంఘం. మహిళా సభ్యులు. స్వప్న, శ్రీదేవి, విద్యా, రజిత. అంజలి. లత. సంధ్య. రజితలు పాల్గొన్నారు.




## భారతదేశంలోనే మొదటి వినూత్న ప్రయోగం

**- ట్రాఫిక్ మార్షల్స్ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**







**శేరిలింగంపల్లి జూలై 12 అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతినిధి:** పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం, శిక్షణ అనంతరం విధుల్లోకి తీసుకునే కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్, ఐపీఎస్, ఎస్సీఎస్సీ ప్రతినిధులు రమేష్ ఖాజా, రాజేష్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి, ఐపీఎస్ మాట్లాడుతూ క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా పనిచేసి పోలీస్ శాఖకు వన్నెతెచ్చే విధంగా విధులు నిర్వర్తించాలని ట్రాఫిక్ మార్షల్ కు సూచించారు. అనంతరం జాయింట్ సిపి ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్, ఐపీఎస్., ట్రాఫిక్ మార్షల్స్ ను అభినందిస్తూ వారికి తగిన భరోసాను కల్పించారు. ట్రాఫిక్ మార్షల్స్ కి కంపెనీల సహకారంతో తగిన వేతనం చెల్లించడం జరుగుతుంది. వారు ట్రాఫిక్ నియంత్రణ, పూర్తిస్థాయి విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. వారు ట్రాఫిక్ ఉల్లంఘనలపై తగిన విధంగా రిపోర్ట్ చేస్తారు. ఈ కార్యక్రమంలో రహేజా మైండ్ స్పేస్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీలు శివకుమార్ వీరన్న, మాదాపూర్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి పి. నాగభూషణం, కూకట్పల్లి ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్ మార్షల్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో శక్తి పంచాయతన పరివార దేవాలయం



**జ్యోతి నగర్ జులై 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతదేశంలో శంబల దీవిలో ఉండేమాయా దేవాలయం .. ఇప్పుడు ప్రత్యక్షంగా మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్మాణం అవుతుంది. ప్రపంచంలోనే ఇటువంటి దేవాలయం రెండవది ఈ మోడల్. లలితా రాజశ్యామల వారాహి దశమహా విద్యా దేవాలయం తో పాటు కామాఖ్య దేవి యోని పీఠం. శరభేశ్వర దేవాలయం. సూర్యనారాయణ స్వామి దేవాలయం. చండీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం నీలాంబరి శివకామేశ్వర దేవాలయం. ప్రత్యంగిరా గణపతి దేవాలయాల నిర్మాణం జరుగుతుంది, కార్తీక మాసం మార్గశిర మాసము నందు ప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది.. ఈ ఆలయాల సమూహా నికి చైర్పర్సన్ మంతిని వాణి ఆధ్వర్యంలో భక్తుల ఆర్థిక సహాయ సహకారాలతో నిర్మాణం జరగనున్నది.. వారాహి నవరాత్రులు జరుగుతున్న సందర్భంగా ఆరవ రోజు శుక్రవారం అంజనీపుత్ర డైరెక్టర్ కుంట కుమార్. కే. శంకర్. ఏ .సంపత్. దేవి లక్ష్మి నరసయ్య. భక్తులు మహిళలు హోమంలో పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ అప్ వైరా ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం..



**ఖమ్మం/వైరా జూలై 12 (అక్షరంన్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు మాతృమూర్తి చింతలపూడి జోగమ్మ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వృద్ధులకు లయన్స్ సభ్యులు స్వయంగా అన్నం వడ్డించారు .అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ వృద్ధులకు వైరా లయన్స్ క్లబ్ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా వృద్ధుల అభివృద్ధికి చేయూతని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజి నాగేశ్వరావు కొల్ల రాంబాబు, కట్ల సురేష్ ,తాడికొండ రాము, ఏలూరు నరసింహారావు వృద్ధాశ్రమం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు సత్యనారాయణకు చైర్మన్ పదవి రావడం పట్ల కృతజ్ఞతలు..

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వేమిశేట్టి నాగన్న..**



**ఖమ్మం/తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్):** వైరాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు సత్యనారాయణకు తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవి రావడం హర్షనీయమని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, వేమిశెట్టి నాగన్న అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీలో పనిచేసినందుకు గుర్తింపుకు చైర్మన్ పదవి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పని చేస్తే పదవులు వరిస్తాయన్నారు. ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మొట్లాయి పల్లి రజక సంఘము నూతన కార్యవర్గం ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -12(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలం మొట్లాయి పల్లి గ్రామ రజక సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఆకారం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దుర్గయ్య, ఆకారం రాజు, సలహాదారులుగా ఆకారం చంద్రయ్య, వెంకటయ్య ప్రచారకర్తలుగా ఎల్లం అనిల్ అనితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రజక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకొని తమ నియామకానికి సహకరించిన కుల సంఘం నాయకుల అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, శీలం వెంకట నర్సిరెడ్డి..



**ఖమ్మం/ వైరా జూలై 12 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వంగా వారి చాంబర్లో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కలిసినాము. వీరితోపాటు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి మట్ట రాఘమయ, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, తుళ్ళూరు బ్రహ్మయ్య, మువ్వ విజయబాబు, తదితరులు కలిశారు.

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి కృష్ణను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/ తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్):** ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురై స్టంట్ వేయించుకొని, చికిత్స చేయించుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణను వారి స్వగృహంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించారు. పాలకుల వ్యతిరేక విధానానికి, ఆదివాసి గిరిజనుల హక్కుల కొరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న దుగ్గి కృష్ణ త్వరగా కోలుకోవాలని మల్లి బాబు యాదవ్ ఆకాంక్షించారు. వారికి మనోధైర్యం కల్పించారు. కామేపల్లి మండలం లోని కొర్ర తండా గ్రామ మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ మాతృమూర్తి అజ్మీర ద్వాళి అనారోగ్యంతో గురువారం మరణించారు. శుక్రవారం నాడు వారి చిత్ర పటానికి పూలమాల వేసి మల్లిబాబు యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. వారిఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోడిర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, మేకల మహేష్,బాబు అజ్మీరా రాందాస్, కొర్ర రాములు, నల్లమోతు వెంకటనరసయ్య, భూక్యా సుమన్ భూక్యా సీతారాములు, అజ్మీరా కృష్ణ, అజ్మీరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలి

- ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలి
- ముస్తాబాద్, పోత్గల్ పీఏసీఎస్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/,జూలై- 12, (అక్షరం న్యూస్ ):** ఎరువులు రైతుల కు అందుబాటులో ఉంచాలని, ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్, పోత్గల్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పీ.ఏ.సీ.ఎస్. లలో ఈ - పాస్ యంత్రాలను, నిల్వ ఉన్న యూరియా స్టాక్ ను పరిశీలించారు. ఎరువులు ఎంత ధరకు విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా స్టాక్ ఉండాలని ఆదేశించారు. వీరి వెంట ,జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, పీఏసీఎస్ సిబ్బంది సెక్రటరీ లు కృష్ణ, భార్గవ్ ఏ ఈ ఓ లు ,రైతులుతదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్- ఆడార్ కాపీ మంజూరు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై 12(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ కు చెందిన ఎల్సాని ఎల్లయ్య గత రెండు నెలల క్రితం కురిసిన భారీ రాళ్ల వర్షంకు కొత్త బస్టాండ్ సమీపంలో భారీ వృక్షం విద్యుత్ స్తంభం విరిగి మీద పడి మృతి చెందాడు మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం తో ఆ కుటుంబానికి పార్టీ తరఫున రెండు లక్షల ఇన్సూరెన్స్ అదర్ కాపీ,ని శుక్రవారం తెలంగాణ భవన్ లో (తెలంగాణ భవన్ )ఇన్సురెన్సు ఇంచార్జ్ సోమ్ భరత్ కుమార్ చేతలు మీదుగా అందచేసారు. మృతుని కుటుంబ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,నియోజకవర్గ ఎం ఎల్ ఏ కేటీఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకునే పార్టీ ఒక్క బీ ఆర్ ఎస్ పార్టీ మాత్రమే అన్నారు .ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్






**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -12(అక్షరం న్యూస్ ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మానవత్వాన్ని చాటుకున్నారు. ముస్తాబాద్ మండలకేంద్రం లో పర్యవేక్షణ లో భాగంగా కలెక్టర్ పోతుగల్ నుండి మండల కేంద్రముకు వస్తున్న నేపథ్యంలో రహదారి పై సంవత్సరం పాపకు పిట్స్ రావడం తో తల్లి తండ్రులు బోరున విలపిస్తూ వాహనానికి అడ్డువచ్చారు వెంటనే తన వాహనాన్ని ఆపి పాపను ఆస్పత్రికి తరలించారు , పాపకు మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు. సకాలంలో కలెక్టర్ మానవత దృక్పథంతో తో పాపకు ప్రాణాయ పాయం తప్పింది ఇటీవలే కొత్త కలెక్టర్‌గా విధులకు హాజరైన వెంటనే కలెక్టర్ చూపిన మానవతా విలువలపై జిల్లా ప్రజలు ప్రశంసలు కురిపించారు.అయితే పాప మాచారెడ్డి మండలం సోమరిపేట గ్రామనికి చెందిన బాధవత్ తిరుపతి శైలజ దంపతుల కూతురు. వృత్తిరీత్యా తిరుపతి ముస్తాబాద్ మండల కేంద్రం లో వెల్డింగ్ పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. తిరుపతి భార్య శైలజ పుట్టిన ఊరు ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా కావడంతో ఇక్కడే పనిచేసుకుంటున్నారు వారి కూతురు బాధవత్ హనీవిత తీవ్ర జ్వరం తో బాధపడుతూ ఉండడంతో తీసుకెళ్ళుతున్న క్రమంలో వాహనానికి అడ్డు రావడం తో వివరాలు తెలుసుకొని సకాలంలో కలెక్టర్ స్పందించడంతో పాపకు ప్రాణ పాయం తప్పింది పాప తల్లి తండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు దేవుని రూపం లో వచ్చి మా పాప ను రక్షించారాని ఆనందం వ్యక్తం చేశారు.

# అక్రమ కట్టడాలపై చర్యలు శూన్యం..

- పలు దఫాలుగా విన్నవించిన స్పందించని అధికారులు..
- ఫిర్యాదు చేసిన వారిపై నే కేసులు..
- ప్రజా ప్రతినిధుల ప్రమోయం ఉందనే అనుమానాలు..
- డాక్టర్ కె.వి. కృష్ణారావు



**ఖమ్మం /తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్ ):** మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ కట్టడాలపై అనేక దఫాలుగా విన్నవించిన అధికారులు స్పందించక పోవడం , ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భూమిని కబ్జా చేసి , వెంచర్ల రూపంలో నిర్మాణాలు , రోడ్లు .. పైగా ఫిర్యాదు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం గమనిస్తుంటే ఇందులో ప్రజాప్రతినిధుల ప్రమోయం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు అన్నారు. శుక్రవారం వివిధ సంఘాల నాయకులతో , బాధితులతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని రోటరీ నగర్ అంతర్భాగ శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 15 లో సర్వే నెంబరు లో 3 ఎకరాల 10 కుంటల స్థలాన్ని 2011లో చేపూరి పద్మ , సంధ్యారాణి లు కొనుగోలు చేశారని చెబుతుండగా మరోవైపు కొందరు ఇది తమ భూమి అని పేర్కొంటూ ఆ భూమిలో బలవంతంగా ప్రవేశించి , మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేకుండా , హైకోర్టు జిల్లా కోర్టు లలో తుది తీర్పు పెండింగ్ ఉండగా ఇలా ప్రవేశించి , నిర్మాణాలు చేపట్టడం అమానుషమన్నారు. కమిషనర్ కు దీనిపై గతంలోని ఫిర్యాదు చేసామని, అయినప్పటికీ చర్యలు శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సివిల్ మ్యాటర్ కాస్తా శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు చేపట్టక పోవడం వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమోయం ఉందా ఏమిటనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సందేహాన్ని వ్యక్తం చేశారు. అధికారులే విషయాన్ని నిగ్గు తెల్చాలని కోరారు. రాష్ట్రంలోనే ప్రశాంత వాతావరణ కలిగిన జిల్లా కేంద్రం ఖమ్మంలో ఇటువంటి దౌర్జన్యాలు జరగడం అధికారులు చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉంటున్నామా ? అనేది అర్థం కావడం లేదన్నారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను ఆపు చేయాలని , నిందితుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , రాష్ట్ర నాయకులు ఉపేంద్ర సాహూ , జిల్లా కార్యదర్శి మిర్యాల నాగరాజు , జిల్లా నాయకులు లాజర్ ,తెలంగాణ ఉద్యమకారులు రాచమల్ల ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భానుతు బద్రు నాయక్ , ఎంబీసీ జిల్లా చైర్మన్ బాసాటి హనుమంతరావు , తెలంగాణ ఉద్యమకారులు బాలిన భాస్కర్ రెడ్డి , శ్రీనివాస్ నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ , నాయకులు స్పందన , దేవుళ్ళ నాగేశ్వరరావు, తాడోజు వెంకటాచారి , కామన అనంతలక్ష్మి , చౌడం పద్మ , యాలమూడ ధనలక్ష్మి, ఆకారపు కృష్ణవేణి , ముల్లంగి పద్మ ,బాధితులు చేపూరి పద్మ , శ్రావణి ,నైనీషా ,నవజ్యోత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా బద్ది పోచమ్మ బోనాలను నిర్వహించిన వాగ్దేవి పాఠశాల యాజమాన్యం






**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 12 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శుక్రవారం రోజున వాగ్దేవి పాఠశాల సుబ్రహ్మణ్య నగర్ లో ఆశాడమాసం బోనాలని పురస్కరించుకొని వాగ్దేవి పాఠశాలలో పిల్లలందరూ సాంప్రదాయ దుస్తుల్లో, ఆట పాటలతో ఘనంగా బోనాలను బద్ది పోచమ్మ అమ్మవారికి సమర్పించడం జరిగింది. చదువుతోపాటు పిల్లలకు సనాతనంగా సాంప్రదాయంగా వస్తున్న కార్యక్రమం పిల్లలతో జరపడం ఇంతే కాకుండా సకాలంలో వర్షాలు పడి పంటలు పండి రైతులు ఎలాంటి కష్టాలు కలగకుండా ఉండాలని బద్ది పోచమ్మ తల్లిని చల్లగా దీవించమ్మా అంటూ పిల్లల్లో ఉత్సాహం ఎంతో తోడైంది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి పరశురాం, డైరెక్టర్లు, శ్రీనివాస చారి, బి. శ్రీనివాస్, రామకృష్ణ, మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బదిలీపై వెళ్లిన టీచర్లకు ఆత్మీయ వీడ్కోలు..



**ఖమ్మం/ తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు తోటి ఉద్యోగస్తులతో పాటు, గ్రామస్తులంతా ఏకమై చిరు సత్కారం తో ఆత్మీయ వీడ్కోలు పలికారు. వివరాల్లోకెళితే తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కుర్నవల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగరీత్యా ఉపాధ్యాయులుగా వచ్చి ఈటీవల జరిగిన బదిలీల లో భాగంగా వేరువేరు పాఠశాలలకు బదిలీపై వెళ్లిన 11 మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఏకమై తమ ఊరి పాఠశాల అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించిన ఉపాధ్యాయులకు పూల వర్షం నడుమ చిరు సన్మానంతో సత్కరించారు. అనంతరం స్థానిక రైతు వేదికలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాలలో వక్తలు ప్రసంగిస్తూ ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని,ఎక్కడ పని చేసిన వారి సేవలు,జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం..



**ఖమ్మం/తల్లాడ జూలై 12 (అక్షరంన్యూస్) :** ఖమ్మం ఖానాపురం ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ నందు గిరిజన సంక్షేమ శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం ఖమ్మం వారు మరియు జాతీయ అధ్యక్షులు పీ.వీ. రమణ , భూక్యా శోభన్ , గరిక శ్రీనివాస్ , డాక్టర్ బి.శంకర్ లు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి , గిరిజన ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు . ఖమ్మం జిల్లాలో 2012వ సంవత్సరం నుండి గిరిజన హాస్టల్ , బాలబాలికల ఉన్నత పాఠశాలలకు కన్వర్ట్ చేశారు . కానీ నేటి వరకు జిల్లా మొత్తం పాఠశాలలో ఏ ఒక్క పోస్టులు మంజూరు కాలేదు , 2012 నుండి హెచ్ ఎం , ఎస్ ఏ , ఎస్ జి టి , వర్కర్స్ పోస్టు డిప్యూటేషన్ పై నడుస్తున్నాయని తెలియజేశారు . వితీ అన్ని రకాల పోస్టు అధికారకంగా మంజూరు చేయాలని అలాగే సి ఆర్ టీ లను , డైలీ వైజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని కోరారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609